

2025-26

రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ, హైదరాబాదు

వెన్నెల - 2

తెలుగు వాచకం

ఏడో తరగతి

7
తరగతి

వెన్నెల - 2

# తెలుగు వాచకం

## ఏడో తరగతి

(ఇతర మాధ్యమాలవారి కోసం)

2025-26



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు

విద్యార్థుల వికాసానికి ప్రభుత్వ కానుక

SCERT, TELANGANA

# చదువుదాం! ఆచరిద్దాం!

**చాందిని:** పవన్! అప్పుడే అన్నం తిన్నావా? ఏదో రాస్తున్నట్టున్నావు? ఏమిటది?

**పవన్:** తిన్నాను. మధ్యాహ్నం బెల్లుకు ఇంకా సమయం ఉంది కదా! అందుకని తెలుగు పాఠంలోని ప్రశ్నలకు జవాబులు రాస్తున్నాను.


**చాందిని:** సమయాన్ని వృథా చేయకుండా ఉండడంలో నువ్వెప్పుడూ ముందుంటావు. అందుకే నీతో స్నేహం నాకెంతో ఇష్టం. అయ్యో! అదేమిటి? కాగితం అలా చింపేసావు! ఒక కాగితం తయారీ వెనుక ఎంత శ్రమ దాగి ఉంటుందో తెలుసా! పైగా చింపిన కాగితం పాఠశాల ఆవరణలోకి  విసిరేసావేమిటి?

**పవన్:** నేనొక్కడినేనా! ఒక్కసారి అటు చూడు! ఎంతమంది పిల్లలు వేశారో! మన పాఠశాల ఆవరణలో ఎన్ని కవర్లు, కాగితాలు ఉన్నాయో!

**చాందిని:** వాళ్ళు వేశారని నువ్వు కూడా వేస్తే ఎలా? పైగా కవర్లు కూడా వేశారు అంటున్నావు? ప్లాస్టిక్ కవర్ల వాడకం ఆరోగ్యపరంగా, పర్యావరణపరంగా చాలా ప్రమాదమని మన ఉపాధ్యాయులు పదేపదే చెప్తుంటే మర్చిపోయావా! పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన కనీస బాధ్యత కదా! నా స్నేహితుడు బాధ్యతగా ఉండాలని నేను ఆశ పడుతున్నాను. ఏమంటావు!

**పవన్:** నిజమే! చాందిని. నీ మాట వినకుండా ఉంటానా! తప్పకుండా ఇప్పటినుండి చెత్తను చెత్తబుట్టలోనే వేస్తాను, కాగితాలను దుర్వినియోగం చేయను. ప్లాస్టిక్ కవర్లను అస్సలు వాడను.

**చాందిని:** సంతోషం పవన్!  మనం ఆచరిద్దాం!  ఇతరులు కూడా ఆచరించేలా ప్రయత్నిద్దాం!







SCERT, TELANGANA

# వెన్నెల - 2

## తెలుగు వాచకం (ఇతర మాధ్యమాల వారి కోసం)

## ఏడో తరగతి

SCERT, TELANGANA

విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి

**"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"**

---

తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్

© Government of Telangana, Hyderabad

*New Edition*
*First Published 2024*

*Republished - 2025*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**విద్యార్థుల వికాసానికి ప్రభుత్వ కానుక 2025-26**

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.

SCERT, TELANGANA

# తెలంగాణ ప్రభుత్వం

## పాఠశాల విద్యాశాఖ



# తెలంగాణ తల్లి

తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు

SCERT, TELANGANA

# రాష్ట్ర గీతం

1. జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం
ముక్కోటి గొంతుకలు ఒక్కటైన చేతనం
తరతరాల చరితగల తల్లీ నీరాజనం
పదపదాన నీ పిల్లలు ప్రణమిల్లిన శుభ తరుణం
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

2. పంపనకు జన్మనిచ్చి బద్దెనకు పద్యమిచ్చి
భీమకవికి చనుబాల బీజాక్షరమైన తల్లి
హాలుని గాథాసప్తశతికి ఆయువులూదిన నేల
బృహత్కథల తెలంగాణ కోటిలింగాల కోన
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

3. ప్రజల భాషలో కావ్య ప్రమాణాలు ప్రకటించిన
తెలుగులో తొలి ప్రజాకవి పాలకుర్కి సోమన్న
రాజ్యాన్నే ధిక్కరించి రాములోరి గుడిని గట్టి
కవిరాజై వెలిగె దిశల కంచర్ల గోపన్న
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

4. కాళిదాస కావ్యాలకు భాష్యాలను రాసినట్టి
మల్లినాథసూరి మా మెతుకుసీమ కన్న బిడ్డ
ధూళికట్టనేలినట్టి బౌద్ధానికి బంధువతడు
దిగ్నాగుని గన్న నేల ధిక్కారమె జన్మహక్కు
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

5. పోతనదీ పురిటిగడ్డ రుద్రమదీ వీరగడ్డ
గండర గండడు కొమురం భీముడే నీ బిడ్డ
కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప
గోలుకొండ భాగ్యనగరి గొప్పవెలుగు చార్మినారు
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

6. రాచకొండ ఏలుబడిగ రంజిల్లిన రేచర్ల
సర్వజ్ఞ సింగ భూపాలుని బంగరు భూమి
వాణి నా రాణి అంటు నినదించిన కవికులరవి
పిల్లల మర్రి పిన వీరభద్రుడు మాలో రుద్రుడు
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

7. సమ్మక్కలు సారక్కలు సర్వాయి పాపన్నలు
సబ్బండ వర్ణాల సాహసాలు కొనియాడుతు
ఊరూర పాటలైన మీరసాబు వీరగాథ
దండు నడిపె పాలమూరు 'పండుగోల్ల సాయన్న'
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

8. కవి గాయక వైతాళిక కళలా మంజీరాలు
డప్పు ఢమరుకము డక్కి శారద స్వరనాదాలు
పల్లవులా చిరు జల్లుల ప్రతి ఉల్లము రంజిల్లగ
అను నిత్యం నీ గానం అమ్మ నీవె మా ప్రాణం
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

9. జానపద జనజీవన జావళీలు జాలువార
జాతిని జాగృతపరచే గీతాల జన జాతర
వేలకొలదిగా వీరులు నేల ఒరిగి పోతేనేమి
తరుగనిదీ నీ త్యాగం మరువనిదీ శ్రమయాగం
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

10. బడుల గుడులతో పల్లెల ఒడలు పులకరించాలి
విరిసే జనవిజ్ఞానం నీ కీర్తిని పెంచాలి
తడబడకుండా జగాన తల ఎత్తుకోని బ్రతుక
ఒక జాతిగ నీ సంతతి ఓయమ్మ వెలగాలి
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

11. సిరి వెలుగులు జిమ్మె సింగరేణి నల్ల బంగారం
అణువణువున ఖనిజాలే నీ తనువున సింగారం
సహజమైన వన సంపద సక్కనైన పువ్వుల పొద
సిరులు పండె సారమున్న మాగాణమె కద నీ యెద
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

12. గోదావరి కృష్ణమ్మలు తల్లీ నిను తడుపంగ
పచ్చని మా నేలల్లో పసిడి సిరులు పండంగ
సుఖశాంతుల తెలంగాణ సుభిక్షంగ ఉండాలె
ప్రతి దినమది తెలంగాణ ప్రజల కలలు పండాలి
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

– అందెశ్రీ

SCERT, TELANGANA

## జాతీయ గీతం

జనగణమన అధినాయక జయహే!
భారత భాగ్యవిధాతా!
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కళ, వంగ!
వింధ్య, హిమాచల, యమునా, గంగ!
ఉచ్ఛల జలధి తరంగా!
తవ శుభనామే జాగే!
తవ శుభ ఆశిష మాఁగే
గాహే తవ జయగాథా!
జనగణ మంగళదాయక జయహే!
భారత భాగ్య విధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే!!

*- రవీంద్రనాథ్ ఠాగూర్*

## వందేమాతరం

వందేమాతరం వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం
వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం
వందేమాతరం వందేమాతరం

**- బంకించంద్ర ఛటర్జీ**

SCERT, TELANGANA

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.

నా తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలందరిని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను. జంతువులపట్ల దయతో ఉంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధిలే నా ఆనందానికి మూలం.

*- పైడిమర్రి వేంకట సుబ్బారావు*

# ముందుమాట

తెలంగాణలో తెలుగు మాతృభాషగా కలిగినవారితోపాటు ఉర్దూ, కన్నడం, మరాఠీ, బెంగాలీ, తమిళంతో పాటు గిరిజన భాషలు మాతృభాషగా గలవారు నివసిస్తున్నారు. వీరందరూ తెలుగును నేర్చుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం తెలుగును తప్పనిసరి బోధనాంశంగా నేర్పాలని 2018 మార్చిలో చట్టాన్ని చేసింది. 2018–19 విద్యాసంవత్సరం నుండి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో తెలుగును విధిగా బోధించడం కోసం ఇతర మాధ్యమాలకు చెందిన, ఇతర మాతృభాషల విద్యార్థుల కోసం సరళమైన తెలుగువాచకాలను 'తేనె పలుకులు' పేరుతో ప్రభుత్వం పక్షాన రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ దశలవారీగా రూపొందించింది. ఈ నిర్ణయం అమలులో భాగంగా 2018–19 విద్యా సంవత్సరం కోసం ఒకటో తరగతికి, 2019–20 విద్యాసంవత్సరం కోసం రెండో తరగతికి, 2020–21 విద్యాసంవత్సరం కోసం మూడో తరగతికి, 2021–22 విద్యాసంవత్సరం కోసం 4వ తరగతికి, 2022–23 విద్యాసంవత్సరం కోసం 5వ తరగతికి 'తేనె పలుకులు–5' ను రూపొందించింది. దీనికి కొనసాగింపుగా 2023–24 కోసం 6వ తరగతి వాచకాన్ని **'వెన్నెల–1'** పేరుతో ఆధునీకరించారు. ఇందుకు అనుగుణంగా 7వ తరగతి వాచకాన్ని **'వెన్నెల–2'** ను కూడా ఆధునీకరించాల్సి వచ్చింది.

ప్రాథమిక స్థాయిలో పిల్లలు వారి వారి మాతృభాషా సామర్థ్యాలతో పాఠశాలల్లోకి ప్రవేశిస్తున్నారు. వీరికి మొదట తెలుగు భాషను పరిచయం చేయాలి. అనగా భాషను విని అర్థం చేసుకోవడం, మాట్లాడడం, ఆ తదుపరి చదువడం నేర్పి, రాయడం నేర్పాల్సి ఉంటుంది. 6వ తరగతి వరకు వీటిని పెంపొందించే విధంగా వాచకాలను రూపొందించింది. దీనికి కొనసాగింపుగా 7వ తరగతి వాచకాన్ని రూపొందించింది. వాచకంలో మొత్తం 10 పాఠాలు ఉన్నాయి. వీటిలోని అభ్యాసాలలో చదువడం, రాయడం నేర్పడానికి వీలుగా పునశ్చరణ అభ్యాసాలను పొందుపరిచారు. వీటిని అభ్యాసం చేయడం ద్వారా విద్యార్థులు చదువడం, రాయడం చేయగలుగుతారు. పాఠాలు పర్యావరణం, నైతిక విలువలు, దేశభక్తి, సామాజిక స్పృహ, దర్శనీయ స్థలం, సంస్కృతి వంటి ఇతివృత్తాల ఆధారంగా ఉన్నాయి. ఇవి గేయం, వ్యాసం, పద్యం, ఆత్మకథ, కథ, సంభాషణ మొదలగు ప్రక్రియల్లో ఉన్నాయి. ప్రతి పాఠం చివర భాషాసామర్థ్యాలకు అనుగుణంగా అభ్యాసాలు ఉన్నాయి.

7వ తరగతి పూర్తయ్యేసరికి విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాల జాబితా విషయసూచిక అనంతరం పొందుపరచబడింది. ఇది ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మార్గదర్శిగా ఉంటుంది. ఉపాధ్యాయులు ఈ వాచకాన్ని అర్థవంతంగా, సమర్థంగా ఉపయోగించడానికి వీలుగా 'ఉపాధ్యాయులకు సూచనలు' ఉన్నాయి. ఏడో తరగతి పిల్లలు సంవత్సరాంతానికి తెలుగును విని అర్థం చేసుకోవడం, చదువడం, రాయడం చేయగలగాలి. గేయాలు, పొడుపు కథలు, చిన్న కథలు మొదలగు వాటిని చదివి అర్థంచేసుకోగలగాలి. తెలిసిన వాటి గురించి సొంతంగా రాయగలగాలి. వీటిని సాధించడానికి ప్రతి పాఠంలోను వినడం, మాట్లాడడం, చదువడం, రాయడం, పదజాలం, భాషను గురించి తెలుసుకుందాం, సృజనాత్మకత అనే పేర్లతో అభ్యాసాలు ఉన్నాయి.

మాతృభాషను బోధించటంకన్నా పిల్లలకు ద్వితీయ భాష నేర్పడంలో ఉపాధ్యాయుల బాధ్యత మరింత ఎక్కువ. కాబట్టి తప్పనిసరిగా పిల్లలచేత విరివిగా మాట్లాడిస్తూ, అవసరమైన బోధనాభ్యసన సామగ్రిని వినియోగించి వీలైనంతమేరకు వాళ్ల మాతృభాషతో అన్వయిస్తూ అర్థమయ్యేటట్లు, స్వేచ్ఛగా మాట్లాడే భాషావాతావరణాన్ని కల్పించాలి. అందుబాటులోని బాలసాహిత్యాన్ని పిల్లలచేత చదివించాలి.

ఈ పాఠ్యపుస్తక రూపకల్పనలో పాల్గొన్న సంపాదక మండలి సభ్యులకు ధన్యవాదాలు. దీని రూపకల్పనలో విషయ నిపుణులుగా సేవలందించిన భాషావిభాగ సభ్యులకు, పాల్గొన్న ఉపాధ్యాయులు, చిత్రకారులు, డి.టి.పి., లేఔట్ చేసినవారికి అభినందనలు. ఈ పాఠ్యపుస్తకం భవిష్యత్తు అభ్యసనానికి అవసరమైన సామర్థ్యాలను పెంపొందించడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

సంచాలకులు

రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.

SCERT, TELANGANA

# ఉపాధ్యాయులకు సూచనలు

- ఈ వాచకాన్ని సమర్థంగా వినియోగించడానికి **"ముందుమాట, పాఠ్యపుస్తకం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలను"** తప్పనిసరిగా చదువాలి.
- వర్ణమాల, గుణింతాలు, ఒత్తులు, సంయుక్తాలు, సంశ్లేషాలు వంటి వాటి పునశ్చరణ కోసం పాఠాలలో అభ్యాసాలున్నాయి. వాటిని తప్పకుండా విద్యార్థులతో చేయించాలి.
- ప్రతీ పాఠం చిత్రంతో ప్రారంభమవుతుంది. సూక్తితో ముగుస్తుంది. ప్రతి పాఠానికి సగటున 15 పీరియళ్ళు అవసరమవుతాయి.
- పాఠం ప్రారంభంలోని 'బొమ్మను చూడండి, ఆలోచించి చెప్పండి, 'విద్యార్థుల సూచన'ల్లో ఇచ్చిన అర్థసంగ్రహణ కృత్యాలకు కలిపి రెండు పీరియళ్ళను వినియోగించుకోవాలి.
- పాఠ్యాంశ విషయం గురించి చర్చించి అవగాహన కల్పించడానికి పాఠంలోని విషయం నిడివిని బట్టి 2 నుండి 3 పీరియళ్ళ వరకు కేటాయించుకోవాలి. పాఠంలోని విషయం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడానికి చర్చాపద్ధతి, ప్రశ్నోత్తర పద్ధతి, కథాకథనం, ప్రదర్శనా పద్ధతి, నాటకీకరణ వంటి పద్ధతులను ఆయా పాఠాల స్వభావాన్నిబట్టి వినియోగించాలి.
- **'భాషాసామర్థ్యాల సాధన'** లో ఇచ్చిన అభ్యాసాలకు మిగతా పీరియళ్ళను వినియోగించాలి. వీటిని విద్యార్థులే సొంతంగా చేసేలా అవసరమైన సూచనలు ఇచ్చి ప్రోత్సహించాలి.
- వీటి సాధనవల్ల విద్యార్థులలో భాషా సామర్థ్యాలు పెంపొందుతాయి.
- ఉపాధ్యాయులు బోధనా ప్రణాళికలను రూపొందించుకోవాలి. అన్ని పాఠాలను దృష్టిలో పెట్టుకొని వార్షిక ప్రణాళికను, ఒక్కో పాఠం కోసం పాఠ్య ప్రణాళికను రాసుకోవాలి.
- వార్షిక ప్రణాళికలో కింది అంశాలుంటాయి.

  1) తరగతి　　2) సబ్జెక్టు　　3) అవసరమైన పీరియళ్ళ సంఖ్య

  4) విద్యాసంవత్సరం పూర్తయ్యేసరికి సాధించాల్సిన 'సామర్థ్యాలు-అభ్యసన ఫలితాలు'

  5) మాసాలవారీగా పాఠాల విభజన

| మాసం పేరు | బోధించే పాఠం | అవసరమైన కాలాంశాలు | అవసరమైన వనరులు / సామగ్రి | నిర్వహించాల్సిన కార్యక్రమాలు, సి.సి.ఇ. |
|---|---|---|---|---|
| | | | | |

  6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు　　7) ప్రధానోపాధ్యాయుని సలహాలు, సూచనలు

- ఒక పాఠాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠ్యప్రణాళికను కింది విధంగా రూపొందించుకోవాలి.

  1) పాఠం పేరు　　2) అవసరమైన పీరియళ్ళ సంఖ్య　　3) పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు

  4) పీరియళ్ళ వారీగా విభజన

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనా వ్యూహం | సామగ్రి / వివరాలు | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| | | | | |

  5) ఉపాధ్యాయుడి తయారీ, అదనపు సమాచార సేకరణ　　6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు

- ప్రతి పీరియడ్‌లో భాషాబోధనను కింది సోపానాల ప్రకారం నిర్వహించాలి. అవి –

  **I.** **ఉపోద్ఘాతం :** పలకరింపు, ఉన్ముఖీకరణ / పునశ్చరణ, శీర్షిక ప్రకటన.

  **II.** **పాఠ్యాంశబోధన చర్చ – అవగాహన :** మౌఖిక సామర్థ్యాల సాధన, కీలక పదాలు, పఠన కృత్యాలు, అవగాహన కృత్యాలు (విషయం పట్ల అర్థం చేయించడం, ఆలోచింపచేయడం, ధ్వని గుర్తింపు).

  **III.** **పిల్లల అవగాహన పరిశీలన – మూల్యాంకనం.**

- భాషాబోధనను పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయరాదు. పాఠశాల గ్రంథాలయాన్ని, అంతర్జాలాన్ని (ఇంటర్నెట్), సంచికలు, వార్తాపత్రికలు, బాలసాహిత్యం వంటివి ఉపయోగించుకునేలా చూడాలి.
- పాఠశాలలో భాషాభివృద్ధికి దోహదపడే కార్యకలాపాలు, భాషామేళాలు, భాషోత్సవాలు, బాలకవిసమ్మేళనాలు, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, వార్షికోత్సవాలు వంటివి నిర్వహించాలి.

SCERT, TELANGANA

# ఈ పాఠ్యపుస్తకం ద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు

## I. విని అర్థం చేసుకోవడం, స్వేచ్ఛగా మాట్లాడడం

- గేయాలు, కథలు, పాటలు విని అర్థంచేసుకోగలగాలి.
- విన్న అంశం గురించి ఎవరు? ఏమిటి? ఎక్కడ? వంటి ప్రశ్నలకు జవాబులు ఇవ్వగలగాలి.
- సూచనలు విని అర్థంచేసుకొని ఆ ప్రకారం చేయగలగాలి.
- వింటున్నప్పుడు అక్షరాలమధ్య ధ్వని భేదాలు గుర్తించగలగాలి.
- తెలిసిన, చూసిన వాటి గురించి స్వేచ్ఛగా మాట్లాడగలగాలి.
- బొమ్మల ఆధారంగా మాట్లాడగలగాలి అనగా ఎవరున్నారు? ఏం జరుగుతున్నది? ఏం చేస్తున్నారు? వంటి అంశాలు చెప్పగలగాలి.
- గేయాలు, పాటలు రాగంతో, భావంతో పాడగలగాలి.
- తెలిసిన కథలు సొంతమాటల్లో చెప్పగలగాలి.
- వర్ణమాల, గుణింతాల పదాలు, అక్షరాలను స్పష్టోచ్చారణతో పలకగలగాలి.

## II. ధారాళంగా చదువడం, అర్థం చేసుకొని చెప్పడం

- గేయాలు, పాటలు వంటి వాటిలో వాక్యాలు గుర్తించగలగాలి.
- ఇచ్చిన అంశంలో కీలకపదాలు, వాటిలోని అక్షరాలు గుర్తించగలగాలి.
- పదాలలోని అక్షరాలను వర్ణమాల, గుణింతాల చార్టులో గుర్తించగలగాలి.
- సరళపదాలు, గుణింత పదాలు, సరళమైన వాక్యాలు ధారాళంగా, తప్పులేకుండా చదువగలగాలి.
- చదువుతున్న పదాలలో లోపించిన అక్షరాలను గుర్తించి రాయగలగాలి. బొమ్మలతో పదాలు జతచేయగలగాలి.

## III. రాయడం

- నేర్చుకున్న అక్షరాలు ఉపయోగించి సొంతంగా పదాలు రాయగలగాలి.
- వర్ణమాల ఆధారంగా సరళపదాలు రాయగలగాలి.
- గుణింత పదాలు రాయగలగాలి.
- బొమ్మల ఆధారంగా సరళ, గుణింత పదాలు, వాక్యాలు రాయగలగాలి.
- తప్పులేకుండా, అందంగా రాయగలగాలి.
- ఉక్తలేఖనం రాయగలగాలి.

## IV. సృజనాత్మకత

- గేయాలు అభినయంతో పాడగలగాలి.
- బొమ్మలుగీసి, రంగులువేసి పదాలు రాయగలగాలి.
- అభినయగేయాలు పొడిగించగలగాలి.
- బొమ్మ ఆధారంగా వాక్యాలు / కథను / సంభాషణను ఊహించి చెప్పగలగాలి.

SCERT, TELANGANA

# వెన్నెల - 2

## విషయసూచిక


| క్ర.సం. | పాఠం పేరు | ఇతివృత్తం | ప్రక్రియ | ఉద్దేశ్యం | నెల | పుట |
|---|---|---|---|---|---|---|
| 1. | మన సంస్కృతి | దేశభక్తి | గేయం | వర్ణమాల-పునశ్చరణ | జూన్ | 1 |
| 2. | మూడు చేపలు | సమయస్ఫూర్తి | కథ | సరళ పదాలు | జూలై | 11 |
| 3. | పల్లె జీవితం | గ్రామీణ సంస్కృతి | ఆత్మకథ | గుణింతాలు-పునశ్చరణ | ఆగష్టు | 22 |
| 4. | వృథా చేయొద్దు | పర్యావరణం | సంభాషణ | గుణింతాలు-పునశ్చరణ | సెప్టెంబరు | 34 |
| 5. | పాలు తాగని పిల్లి | సమయస్ఫూర్తి | కథ | ద్విత్వాలు-పునశ్చరణ (్క, ్గ, ్చ, ్జ, ్ట, ్డ, ్త, ్ద) | అక్టోబరు | 45 |
| 6. | పిలుపు | శ్రమ గౌరవం | గేయం | ద్విత్వాలు-పునశ్చరణ (్ప, ్బ, ్మ, ్య, ్ల, ్స, ్న, ్ష) | నవంబరు | 57 |
| 7. | మన హైదరాబాద్ | దర్శనీయ స్థలం | వ్యాసం | సంయుక్తాలు-పునశ్చరణ | నవంబరు | 68 |
| 8. | తీర్పు | సమయస్ఫూర్తి | కథ | సంయుక్తాలు-పునశ్చరణ | డిసెంబరు | 79 |
| 9. | తెలంగాణ వస్త్ర పరిశ్రమ | కళలు | వ్యాసం | ద్విత్వాలు, సంయుక్తాలు-పునశ్చరణ | జనవరి | 89 |
| 10. | శతక పద్యాలు | నైతిక విలువలు | పద్యం | ద్విత్వాలు, సంయుక్తాలు-పునశ్చరణ | ఫిబ్రవరి | 98 |


SCERT TELANGANA

# 1. మన సంస్కృతి

**బొమ్మను చూడండి - ఆలోచించి చెప్పండి**




**కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి** ?

1. పై బొమ్మలు ఏఏ పండుగలకు సంబంధించినవి?
2. పండుగలప్పుడు ఏం చేస్తారు?
3. మన పండుగల్లోని గొప్పతనం ఏమిటి?

**విద్యార్థులకు సూచనలు**

★ పాఠంలోని బొమ్మను చూడండి. దాని గురించి మాట్లాడండి.

★ మీ ఉపాధ్యాయులు గేయాన్ని పాడుతున్నపుడు జాగ్రత్తగా వినండి. మీరు కూడా పాడండి.

★ పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.

★ వాటి అర్థాలను మీ ఉపాధ్యాయుని అడిగి తెలుసుకోండి.

మన దేశం - మన సంస్కృతి
మరచిపోకుమన్నా!
మంచి మార్గమునకు నీదు
మనసు తిప్పుమన్నా!

మనలోనే మంచిగలదు
మనలోనే చెడుపుగలదు
మనల మనము సవరించుటె
మహాయాగమన్నా!

మనతోనే దేశానికి
మహా భాగ్యమన్నా!
అందరు ఒకటైనపుడె
అదీ పండుగన్నా!

అందని కోరికల కొరకు
అలమటించకన్నా!
కలదానితొ తృప్తి పొంది
కమ్మగ బతుకన్నా!

- మడిపడిగ బలరామాచార్య

SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I వినీ, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం

**(అ) గేయాన్ని అభినయిస్తూ రాగయుక్తంగా పాడండి.**

**(ఆ) మంచి మార్గంలో నడవడం అంటే ఏమిటి?**

**(ఇ) ధ్వని గుర్తింపు కృత్యాలు.**

1. కింది వర్ణమాల పట్టికను చూడండి.

**అచ్చులు**

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ

ఎ ఏ ఐ ఒ ఓ ఔ ఁ ం ః

**హల్లులు**

క ఖ గ ఘ ఙ

చ ౘ ఛ జ ౙ ఝ ఞ

ట ఠ డ ఢ ణ

త థ ద ధ న

ప ఫ బ భ మ

య ర ల వ శ ష స హ ళ క్ష ఱ

SCERT TELANGANA

2. గేయంలో “మన” అనే పదం ఉందికదా! దీంట్లో 1వ అక్షరం ఏది? 2వ అక్షరం ఏది?

3. ‘మ’ తో వచ్చే పదాలు చెప్పండి.



4. ‘న’ తో వచ్చే పదాలు చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**(అ) పాఠం చదువండి. పాఠంలోని వర్ణమాల అక్షరాలను గుర్తించి వాటికి ‘◯’ సున్నా చుట్టండి. వాటిని కింది గీతలలో రాయండి.**

__________ __________ __________ __________ __________

**(ఆ) కింది బొమ్మలను చూడండి. మొదటి అక్షరంతో జతపరచండి.**

| | |
|---|---|
| 1 | ఓ |
|  | ఊ |
|  | త |
|  | క |
|  | ఒ |
|  | ఇ |
|  | ప |

SCERT, TELANGANA

**(ఇ) కింది పదంలోని అక్షరాలను విడదీసి రాయండి. వాటిని చదువండి.**

నందనవనం

| | | | | |
|---|---|---|---|---|
| | | | | |

**(ఈ) కింది గళ్ళలోని అక్షరాలను, అంకెలను చూడండి. ఇచ్చిన అంకెల ఆధారంగా అక్షరాలను ☐ లలో రాయండి.**

| గ | గ | న | త | లం |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |

1. గగనతలం ఎన్ని అక్షరాల పదం ☐
2. 1వ అక్షరం ఏది? ☐
3. 2వ అక్షరం ఏది? ☐
4. 3వ అక్షరం ఏది? ☐
5. 4వ అక్షరం ఏది? ☐
6. 5వ అక్షరం ఏది? ☐

**(ఉ) పాఠం ఆధారంగా కింది వాటిని జతపరచండి.**

| | |
|---|---|
| మనదేశం | మంచిగలదు |
| మనలోనే | మన సంస్కృతి |
| కలదానితో | సవరించుటె |
| మనలమనము | తృప్తిపొంది |

## III రాయడం

**(అ) వర్ణమాల ఆధారంగా "క" నుండి "ఱ" వరకు అక్షరాలను రాయండి.**

**(ఆ) కింది బొమ్మలు చూడండి. వాటి మొదటి అక్షరం గీతలపై రాయండి.**

 ______

 ______

SCERT, TELANGANA


 ______  ______

 ______  ______

 ______  ______

 ______  ______

 ______  ______

 ______  ______

 ______

SCERT, TELANGANA

**(ఇ) కింది పదాలలో మహాప్రాణాక్షరాలను గుర్తించి రాయండి.**

| | | | |
|---|---|---|---|
| భజన | ______ | ధనం | ______ |
| కథ | ______ | పథకం | ______ |
| కంఠం | ______ | శంఖం | ______ |
| ఢంక | ______ | ఝషం | ______ |
| ఖరం | ______ | ఫలం | ______ |
| ఘనత | ______ | పింఛం | ______ |

(ఈ) కింది గళ్ళలో లోపించిన అక్షరాలను రాయండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అ | | క | | ప | | క |
| పం | | రం | | క | | లం |
| ఓ | | | | | క | |
| | బ | ల | | శ | | గ |
| | డ | | | హం | | |
| ఆ | | | | | ల | |

## IV సృజనాత్మకత

"అందరు ఒకటైనపుడే అదీ పండుగన్నా" అని తెలుసుకున్నారు కదా! కింది బొమ్మను చూడండి. కథను చెప్పండి.



SCERT TELANGANA

## V పదజాలం

**(అ) కింది పదాలను చదువండి. వాటిలోని మొదటి అక్షరాలను గళ్ళలో రాయండి. ఆ పదాన్ని చదువండి.**

| మ | డ | త |
|---|---|---|
| న | డ | క |
| మం | చం | |
| ద | వ | డ |
| రం | పం | |

| | | | | |
|---|---|---|---|---|
| | | | | |

**(ఆ) అంత్యాక్షరి :**

**కింది పదాలను చదువండి. చివరి అక్షరం ఆధారంగా పదాలను కలుపుతూ గీతలు గీయండి.**

| | | |
|---|---|---|
| తల | కడ(వ) | గంప |
| అరక | రంపం | తబల |
| ఉమ | లవంగం | (వ)నజ |
| సవరం | మడత | పంజరం |

**(ఇ) కింది సరళపదాలు చదువండి. వీటిలో అ, ప, ల, డ, క, గ అక్షరాలు లెక్కించి గళ్ళలో రాయండి.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| అరక | కమల | గరక | అలక | పడగ | గడప | పడక | కడవ |

| అ | ప | ల | డ | క | గ |
|---|---|---|---|---|---|
| | | | | | |

SCERT, TELANGANA

## VI భాషను గురించి తెలుసుకుందాం

**(అ)** వర్ణమాలను చూశారు కదా! వర్ణమాలలో 'అ' నుండి 'ఔ' వరకు గల అక్షరాలను అచ్చులు అంటారు. 'క' నుండి 'ఱ' వరకు గల అక్షరాలను హల్లులు అంటారు.

కింది పదాలను చదువండి. అచ్చులతో మొదలయ్యే పదాలను హల్లులతో మొదలయ్యే పదాలను వేరువేరుగా పట్టికలో రాయండి.

| | | | |
|---|---|---|---|
| అమల | కడవ | ఊట | తబల |
| జలం | ఆట | నగ | ఓడ |
| ఊయల | రథం | ఒకటవ | చదరంగం |

| అచ్చులతో మొదలయ్యే పదాలు | హల్లులతో మొదలయ్యే పదాలు |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |
| | |

**(ఆ)** 'అ' నుండి 'ఔ' వరకు అచ్చులు అంటారు కదా! వీటిలో 'అ, ఇ, ఉ, ఋ, ఎ, ఒ' లను, 'ఆ, ఈ, ఊ, ౠ, ఏ, ఓ' లను పలకండి. వీటిలోని తేడాను చెప్పండి.

- దీర్ఘం తీయకుండా పలికేవాటిని 'హ్రస్వాలు' అంటారు. అవి 'అ, ఇ, ఉ, ఋ, ఎ, ఒ'.
- దీర్ఘం తీస్తూ పలికేవాటిని 'దీర్ఘాలు' అంటారు. అవి – 'ఆ, ఈ, ఊ, ౠ, ఏ, ఓ'.

హ్రస్వాలు, దీర్ఘాలతో మొదలయ్యే పదాలను రాయండి.

| హ్రస్వాలతో మొదలయ్యే పదాలు | దీర్ఘాలతో మొదలయ్యే పదాలు |
|---|---|
| 1. | 1. |
| 2. | 2. |
| 3. | 3. |

SCERT, TELANGANA

(ఇ) ❁ 'క' నుండి 'ఱ' వరకు హల్లులు అంటారని తెలుసుకదా! వీటిలో 'క, గ, చ, జ, ట, డ, త, ద, ప, బ' అక్షరాలను పలుకండి.

❁ అలాగే 'ఖ, ఘ, ఛ, ఝ, ఢ, థ, ఫ, భ' అక్షరాలను పలుకండి.

❁ వీటిని పలుకడంలోని తేడాను చెప్పండి.

❁ 'క, గ, చ, జ, ట, డ, త, ద, ప, బ' ఈ అక్షరాలను తేలికగా పలుకుతాం. ఇట్లా తేలికగా పలికే అక్షరాలను "అల్పప్రాణాక్షరాలు" అంటారు.

❁ 'ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ' ఈ అక్షరాలను ఒత్తిపలుకుతాం. వీటిని "మహాప్రాణాక్షరాలు" అంటాం.

**(ఈ) కింది పదాలను చదువండి. మహా ప్రాణాక్షరాలున్న పదాలకు '◯' చుట్టండి.**

| | | | |
|---|---|---|---|
| ఢంక | ఖరం | కమలం | జగడం |
| ఫలం | శంఖం | రథం | తగరం |
| ఘటం | ధనం | కంఠం | దండ |

## VII ప్రాజెక్టు పని

మీ తరగతిలోని మిత్రుల పేర్లను రాయండి. వాటిలో వర్ణమాలలోని అక్షరాలను చెప్పండి.

## నేనివి చేయగలనా?

- మన సంస్కృతి గేయాన్ని అభినయంతో పాడగలను. అవును / కాదు
- వర్ణమాల అక్షరాలను స్పష్టంగా పలుకగలను, గుర్తించగలను. అవును / కాదు
- వర్ణమాల అక్షరాలను రాయగలను. అవును / కాదు
- చిత్రం ఆధారంగా ఊహించి కథ చెప్పగలను. అవును / కాదు
- వర్ణమాల అక్షరాలలో అచ్చులు, హల్లులు, హ్రస్వాలు, దీర్ఘాలు, అల్పప్రాణ, మహాప్రాణాక్షరాలుగా విభజించగలను. అవును / కాదు





సంతృప్తిని మించిన సంపద లేదు.

SCERT, TELANGANA

# ౨. మూడు చేపలు

**బొమ్మను చూడండి - ఆలోచించి చెప్పండి**



**కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి ?**

1. చిత్రంలో ఎవరెవరున్నారు?
2. వారు ఏం చేస్తున్నారు?
3. ముగ్గురిలో బస్సు అందుకోలేనివాళ్ళు ఎవరు? ఎందుకు?

**విద్యార్థులకు సూచనలు**

★ పాఠంలోని బొమ్మను చూడండి. దాని గురించి మాట్లాడండి.

★ మీ ఉపాధ్యాయులు కథ చెపుతున్నపుడు జాగ్రత్తగా వినండి.

★ పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీతలు గీయండి.

★ వాటి అర్థాలను ఉపాధ్యాయుని అడిగి తెలుసుకోండి.

అనగనగా ఒక మడుగులో సుమతి, కాలమతి, మందమతి అనే మూడు చేపలు ఉండేవి.

సుమతి అనే చేప ముందుచూపు కలిగి ఉండేది. సమయస్ఫూర్తి కలిగిన చేప కాలమతి. సోమరితనం, మందబుద్ధి కలిగిన చేప మందమతి.

ఒకనాడు మూడు చేపలు కలుసుకున్నాయి. సుమతి తన మిత్రులిద్దరితో, "ఈ ఏడాది ఇంతవరకు వానలు పడలేదు. మన మడుగులో చూస్తే నీళ్ళు రోజురోజుకు తగ్గిపోతున్నాయి. ఈరోజు కొంతమంది జాలర్లు వచ్చారు. ఇంకో పది రోజుల్లో నీళ్ళన్నీ ఇంకిపోతాయి. అప్పుడు ఈ మడుగులో చేపలన్నింటిని పట్టుకెళ్ళవచ్చు" అని మాట్లాడుకోవడం నేను విన్నాను.

"ఇక్కడే ఉంటే చనిపోవడం ఖాయం. మడుగులోని నీరు పూర్తిగా ఇంకిపోకముందే మనం ఇక్కడి నుండి వెళ్ళిపోవాలి. ఇక్కడికి కొంత దూరంలో



SCERT TELANGANA

పెద్ద చెరువు ఒకటి ఉన్నది. నీళ్ళు ఉండగానే కాలువ ద్వారా సురక్షితంగా పెద్ద చెరువులోకి వెళదాం. ఆలస్యం చేస్తే అనర్థం చుట్టుముడుతుంది" అని అన్నది.

అది విన్న కాలమతి "సరేలే, ఆ జాలర్లు వచ్చినపుడు కదా మనకు అపాయం, ఇప్పుడే భయ పడాల్సిన పని లేదు" అని అన్నది. "ఇవన్నీ అసలు పట్టించుకోవలసిన అవసరం లేదు" అంటూ వెళ్ళిపోయింది మందమతి.

ముందుచూపుగల సుమతి మడుగునుండి బయటపడి మెల్లమెల్లగా కాలువగుండా పెద్ద చెరువులోకి చేరుకున్నది. కొద్దిరోజుల తరువాత జాలర్లు వచ్చి చేపల కొరకు వల వేసారు. వారిని చూడగానే కాలమతి చచ్చిపోయినట్లు నటించింది. అప్పుడు జాలరి కాలమతిని బయటకు విసిరేశాడు. అక్కడి నుండి సమయస్ఫూర్తితో కాలమతి నెమ్మదిగా పెద్ద చెరువులోకి చేరుకుంది.

ముందుచూపు, సమయస్ఫూర్తి లేని మందమతి జాలర్ల వలలో చిక్కింది.

SCERT, TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I విని, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం

**(అ) కథను సొంత మాటల్లో చెప్పండి.**

**(ఆ) సమయస్ఫూర్తితో మెలగడం అంటే ఏమిటి?**

**(ఇ) ధ్వని గుర్తింపు కృత్యాలు.**

1. కథలో "అవసరం" అనే పదం వచ్చింది కదా! ఇది ఎన్ని అక్షరాల పదం. ఇది ఏ ధ్వనితో మొదలవుతున్నది.

   ★ పై పదంలో ఒకటవ అక్షరం ఏది? __________

   ★ పై పదంలో రెండవ అక్షరం ఏది? __________

   ★ పై పదంలో మూడవ అక్షరం ఏది? __________

   ★ పై పదంలో నాల్గవ అక్షరం ఏది? __________

   ★ పై పదంలో 2, 3 అక్షరాలు కలిపి చెప్పండి. __________

   ★ పై పదంలో 3, 4 అక్షరాలు కలిపి చెప్పండి. __________

   ★ పై పదంలో 2, 4 అక్షరాలను కలిపితే ఏ పదం ఏర్పడుతుందో చెప్పండి.

2. 'అ' తో మొదలయ్యే మరికొన్ని పదాలు చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**(అ) పాఠం చదువండి. పాఠంలో వర్ణమాల అక్షరాలతో ఏర్పడిన పదాలున్నాయి. వాటికింద గీత గీయండి. వాటిని కింది గీతలలో రాయండి.**

__________ __________ __________ __________

__________ __________ __________ __________

SCERT, TELANGANA


**(ఆ) కింది బొమ్మలను వాటి పేర్లతో జతపరుచండి.**



ఆట




ఊయల



పడవ



ఈక



రథం

**(ఇ) కింది పదాలను చదువండి. వాటిలోని అక్షరాలను విడివిడిగా గళ్ళలో రాయండి.**

మనం →

బయట →

వల →

అవసరం →

అనగనగ →

SCERT, TELANGANA

(ఈ) కింది గళ్ళలోని అక్షరాలను చదువండి. వాటిని కలిపి పదంగా రాయండి.


| భ | యం | | | → | ______ |
| వ | ల | | | → | ______ |
| క | ల | ప | | → | ______ |
| చ | ద | రం | గం | → | ______ |

(ఉ) కింది పదాలను ఒక నిమిషంలో చదువండి. ఏ అక్షరం ఎన్నిసార్లు వచ్చిందో చెప్పండి.

| | | | |
|---|---|---|---|
| అటక | ఆట | ఇచట | ఈగ |
| ఉమ | ఊక | ఎడమ | ఏడవ |
| ఐదవ | ఒర | ఓడ | ఔషధం |
| జడ | రణం | తబల | శనగ |
| పలక | ఫలం | భవనం | బయట |
| హంస | కళ | చదరంగం | నందనవనం |
| ఉమజడ | అమలపలక | రణరంగం | తలగడ |


## III రాయడం


(అ) కింది బొమ్మల పేర్లు రాయండి.

 ______

 ______

 ______

 ______

 ______

 ______

SCERT, TELANGANA

 ______________   ______________

 ______________   ______________

**(ఆ) కింది వర్ణమాలలోని అక్షరాలను చదవండి.**

**అచ్చులు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ |
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ఁ | ం | ః | |

**హల్లులు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| క | ఖ | గ | ఘ | ఙ | | | | | |
| చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ | | | |
| ట | ఠ | డ | ఢ | ణ | | | | | |
| త | థ | ద | ధ | న | | | | | |
| ప | ఫ | బ | భ | మ | | | | | |
| య | ర | ల | వ | శ | ష | స | హ | ళ | క్ష ఱ |

SCERT, TELANGANA

వీటితో ఏర్పడే పదాలను కింది పట్టికలో రాయండి.

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |

| నాలుగక్షరాల పదాలు | ఐదక్షరాల పదాలు |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |

## IV సృజనాత్మకత

మూడు చేపల కథ ఆధారంగా ఒకరు మందమతి, మరొకరు సుమతి, ఇంకొకరు కాలమతిగా కథను నాటకీకరణ చేయండి.

## V పదజాలం

(అ) కింది పదాలను చదువండి. వేరుగా ఉన్న పదానికి '◯' చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| రమ | జయ | లత | రమణ |
| శనగ | వడ | బలపం | పనస |
| పలక | నగ | బలపం | కలం |
| ఝషం | జలం | కమలం | భవనం |

SCERT, TELANGANA

**(ఆ) కింది పదాలతో వాక్యాలు చెప్పండి. రాయండి.**


1. వల : ______________________

2. భయం : ______________________

3. మనం : ______________________

4. అవసరం : ______________________

**(ఇ) చెరువుకు సంబంధించిన పదాలు చెప్పండి. రాయండి.**




**(ఈ) కింది పదాలను చదవండి. వీటికి బహువచనాలు రాయండి.**

చేప –

వల –

జాలరి –

రోజు –

చెరువు –

కాలము –

వాన –

SCERT, TELANGANA

## VI భాషను గురించి తెలుసుకుందాం

**(అ)** అమల, కమల, రంగాపురం ఇవన్నీ పేర్లను తెలిపే పదాలు. వీటిని ఏమంటారో మీకు తెలుసా!

- పేర్లను తెలిపే పదాలను 'నామవాచకాలు' అంటారు.
- మీరు ఇలాంటి మరికొన్ని నామవాచక పదాలు రాయండి.

______________ ______________ ______________

______________ ______________ ______________

**(ఆ) కింది వాక్యాలను చదువండి.**

"సుమతి, మందమతి, కాలమతి" అనేవి మూడు చేపలు. అవి ఒక చెరువులో ఉండేవి.

1. మొదటి వాక్యంలో గీతగీసిన పదం ఏది?
2. రెండవ వాక్యంలో గీతగీసిన పదం ఏది?
3. ఈ పదాన్ని వేటికి బదులుగా రాశారు?
4. ఇలాంటి పదాలను ఏమంటారో తెలుసా?
   - పేర్లను తెలిపే పదాలను నామవాచకాలు అని తెలుసుకున్నారు కదా! పేర్లు లేదా నామవాచక పదాలకు బదులుగా వాడే పదాలను 'సర్వనామాలు' అంటారు.
5. కింది వాక్యాలను చదువండి. సర్వనామాల కింద గీత గీయండి.
   - రాజు, రవి మిత్రులు. వారు కలిసి మెలిసి ఉంటారు.
   - సలీమ్ సంతకు పోయినాడు. అతడు కూరగాయలు కొన్నాడు.
   - మేరి ఏడవ తరగతి చదువుతున్నది. ఆమెకు కథలంటే చాలా ఇష్టం.

**(ఇ) కింది వాక్యాలను చదువండి.**

★ రజని పాట పాడింది.

★ రంగయ్య పొలం దున్నాడు.

★ కొండయ్య కుండలు చేశాడు.

పై వాక్యాలలో చివరి పదాలు ఏమిటి? ఈ పదాలను ఏమంటారో తెలుసా!

"పాడింది, దున్నాడు, చేశాడు" ఈ పదాలు పనులను తెలుపుతున్నాయి. పనులను తెలిపే పదాలను 'క్రియాపదాలు' అంటారు.

★ మీరు ఇలాంటి మరికొన్ని క్రియాపదాలు చెప్పండి. రాయండి.

SCERT, TELANGANA

(ఈ) కింది వాక్యాలు చదువండి. గీత గీసిన పదాలను చూడండి.

★ రాము, రహీమ్ మంచి మిత్రులు.

★ సీత అందమైన బొమ్మను గీసింది.

★ ఉమ తెలివైన అమ్మాయి.

పై వాక్యాలలో గీతగీసిన పదాలను చూసారు కదా! వీటిని ఏమంటారు?

"మంచి, అందమైన, తెలివైన" ఈ పదాలు గుణాన్ని తెలుపుతున్నాయి. ఇలాంటి పదాలను 'విశేషణ పదాలు' అంటారు.

★ మీరు మరికొన్ని విశేషణ పదాలను రాయండి. వాటితో వాక్యాలు చెప్పండి.

## VII ప్రాజెక్టు పని

మీరు వర్ణమాలను నేర్చుకున్నారు కదా! వర్ణమాల అక్షరాలతో ఏర్పడే పదాలను సరళపదాలు అంటారు. మీరు ఏవైనా 10 సరళపదాలతో కూడిన బొమ్మలను సేకరించండి. వాటిని చార్టుపై అతికించండి. వాటి పేర్లు రాయండి. మీ తరగతిలో బొమ్మలు, పదాలను చదివి వినిపించండి.

ఉదా :  తబల

## నేనివి చేయగలనా?

| | |
|---|---|
| ◆ కథను సొంత మాటల్లో చెప్పగలను. | అవును / కాదు |
| ◆ సరళ పదాలను ధారాళంగా చదువగలను. | అవును / కాదు |
| ◆ సరళ పదాలను తప్పులు లేకుండా రాయగలను. | అవును / కాదు |
| ◆ కథను నాటకీకరణ చేయగలను. | అవును / కాదు |
| ◆ భాషా భాగాలకు ఉదాహరణలివ్వగలను. | అవును / కాదు |




ముందుచూపు లోపించినపుడే ముప్పు సంభవిస్తుంది.

– స్వామి వివేకానంద

SCERT TELANGANA

# 3. పల్లె జీవితం

## బొమ్మను చూడండి - ఆలోచించి చెప్పండి



## కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి ?

1. పై బొమ్మలో ఏమేమి కనిపిస్తున్నాయి?
2. మీరు చూసిన పల్లెకు, బొమ్మలోని పల్లెకు తేడాలేమిటి?
3. పల్లెలో ఏమేమి ఉంటాయో చెప్పండి.

## విద్యార్థులకు సూచనలు

★ పాఠంలోని బొమ్మను చూడండి. విషయాన్ని ఊహించండి.

★ పాఠాన్ని చదువండి. అర్థంకాని పదాల కింద గీతలు గీయండి.

★ అర్థంకాని విషయాల గురించి మీ మిత్రులతో చర్చించండి లేదా మీ ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకోండి.

SCERT TELANGANA

మా భక్తలాపురం చిన్న పల్లెటూరు.  ఇది ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సూర్యాపేట తాలూకాలో ఉంది. ప్రస్తుతం అది పెనుబాడు మండలంలో ఉంది.

మా బాల్యంలో ఇంట్లో గేదె (బఱ్ఱె) లను పెంచేవారు.  పచ్చిగడ్డి, ఎండుగడ్డి సమృద్ధిగా దొరికేది. సాయంకాలం దాకా పశువుల కాపరి మేపుకుని తెచ్చేవాడు.  ఇంటి వాడకానికి పాలు, పెరుగు, నెయ్యి కొరత లేకుండా ఉండేది. మా చిన్నతనంలో చాలాకాలం బొగ్గులతోనే పండ్లు తోముకున్నాం.  అప్పుడప్పుడు వేపపుల్ల ఉపయోగించేవాళ్లం.

గ్రామాల్లో సాధారణంగా ఖాళీస్థలం ఇంటివెనుక ఎక్కువగా ఉంటుంది.  మా పెరడులో చాలా స్థలముండేది.  అక్కడ మా నాయనగారు శ్రద్ధగా మళ్లుతవ్వి కూరగాయల పాదులు పెట్టేవారు.  బెండ, గోకరి, వంగ, చుక్కకూర, బచ్చలికూర, తోటకూర, గంగవాయిలకూర అనేవి మళ్లల్లో పండించేవాళ్ళం. అప్పటికింకా పాలకూర, టమాటాలు వ్యాపించలేదు.  పచ్చిమిరపకాయలు, కొత్తిమీర కూడా వేసేవాళ్ళం. బీర, పొట్ల వంటి తీగలకు గుంజలు పాతి, పైన అడ్డంగా మళ్లీ వెదురుబొంగులు, లేదా సన్నని ఏ కర్రలనైనా తాళ్లతో బిగించి, మధ్యలో అడ్డంగా కందికర్ర వంటివి కప్పి పందిరిగా వేస్తే తీగలు విశాలంగా అల్లుకొని వ్యాపిస్తాయి.  వర్షాలు పడనప్పుడు నీరు పోసేవాళ్ళం.  కూరగాయలు కొనుక్కునే అవసరం అప్పట్లో మా ఊరిలో ఎవరికీ ఉండేది కాదు.  ఎప్పుడైనా బస్తీకి వెళ్తే ఆలుగడ్డలు కొని తెచ్చుకునే వాళ్ళం.  ఆ రోజుల్లో ఆలుగడ్డ వండుకోవడం గొప్పగా అనుకునేవారు.

పెరట్లోనే ప్రత్యేక స్థలంలో బూడిదగుమ్మడి విత్తనం వేస్తే అది తీగెగా చుట్టూరా స్థలాన్ని ఆక్రమించేది. ఒక్కొక్క తీగ **20, 30** కాయలు కూడా కాచేది. గుమ్మడి కాయలను కూరగా వండుకోవటం, చారులో వేయటమే కాక వడియాలు పెట్టుకోవటానికి ఉపయోగించేవారు.  ఇవేకాకుండా చింతచెట్ల నుంచి చింతచిగురు తెంపుకొని పచ్చడి, పప్పు, కూర చేసుకునేవాళ్ళం.  సామాన్యంగా చైత్ర, వైశాఖ మాసాల్లో (ఏప్రిల్, మే)



SCERT TELANGANA

చింతచిగురు లభిస్తుంది. ఇప్పుడు నగరాల్లో దాన్ని కూడా కొనుక్కోవాల్సి ఉంటుంది. మామిడికాయల రోజుల్లో వాటిని పచ్చడిగా, పప్పులో వేయటం, పచ్చిపులుసుగా వాడుకునేవారు. వైశాఖ మాసంలో మామిడికాయల ఊరగాయలు పెట్టుకొనేవారు. వేసవిలో విరివిగా దొరికే మరొక కూర పొన్నగంటికూర. ఇది పొలాల గట్ల వెంబడి, పాడుబడిన బావులు, కాలువలు మొదలైనచోట్ల దానంతట అదే మొలిచి పెరుగుతుంది. ఇప్పుడు నగర జీవితంలో అటువంటి రుచులకు ఎన్నటికో దూరమైనాం.


భోజనానికి పెద్దవారు విస్తళ్ళనే వాడేవారు. పిల్లలకు మాత్రం కంచాల్లో పెట్టేవారు. స్టీలుగిన్నెలు, చెంబులు, పళ్ళాలు, గ్లాసులు ఏవీ మా చిన్నతనంలో అందుబాట్లో లేవు. ఇత్తడి, రాగి, కంచు, రాతి, వెండి పాత్రలను మాత్రమే ఉపయోగించేవారు.

అన్నానికి మాతో సహా గ్రామస్థులందరూ దంపుడుబియ్యం ఉపయోగించేవారు. ఆరోగ్యరీత్యా దంపుడు బియ్యం శ్రేష్ఠమని వైద్యులు కూడా చెబుతున్నారు కదా! అప్పటి ప్రజలు దంపుడుబియ్యాన్ని, ఎరువులు వాడని తాజా కూరగాయలను వాడేవారు.

రేగు, జామ, దానిమ్మ, నారింజ, మామిడిపండ్లు అనేవి మా గ్రామాల్లో దొరికేవి. సంక్రాంతి రోజుల్లో ప్రొద్దున్నే లేవగానే పిల్లలం పెరట్లోకి వెళ్ళి రాలిపడిన పండ్లను ఏరుకునేవాళ్లం. సీతాఫలాలు ఊళ్ళోకాక, పొలాల దగ్గర, గుట్టల దగ్గర, గ్రామాల మధ్య బయలు ప్రదేశంలో చెట్లకు కాసేవి. మా గ్రామం రెండు వైపుల సీతాఫలపు పండ్లు దొరికేవి. అప్పుడు అమ్మటం, కొనటం ఇంకా ఆరంభం కాలేదు. వెళ్ళి తెంపుకొని తెచ్చుకోవటమే. ఆపిల్, సపోట, కర్బూజ, పనస, ద్రాక్షపండ్ల వంటివి అప్పుడు మా పరిచయంలో రాలేదు.

రాత్రి పడుకోవటానికి నులకమంచాలు వాడేవారు. ఎండాకాలంలో ఇంటిముందు లేదా వెనుక ఆరుబయట పక్కలు వేసుకొని, చల్లని గాలికి హాయిగా నిద్రించేవాళ్ళం. దోమలబాధ అసలే లేదు.

– డాక్టర్ కండ్లకుంట అళహ సింగరాచార్యులు
('అధ్యాపకుని ఆత్మకథ' పుస్తకం నుంచి)



SCERT TELANGANA

## భాషాసామర్థ్యాల సాధన

### I వినీ, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం

**(అ) ఈ పాఠంలోని ఇంటివెనుక పెరడులో అనేక రకాల కూరగాయలు, ఆకుకూరలు పండించేవారు అని ఉంది కదా! మీకు అలాంటి పెరడు ఉంటే ఏం చేస్తారో చెప్పండి.**

**(ఆ) పాఠంలో పచ్చళ్ళ గురించి ఉంది కదా! మీకు ఏ పచ్చడి అంటే ఇష్టం? మీ ఇంట్లో ఏఏ పచ్చళ్ళు పెట్టుకుంటారు?**

**(ఇ) ధ్వని గుర్తింపు కృత్యాలు.**

1. కింది పదాలు వినండి. వాటిలోని అక్షరాలు చెప్పండి.

   (1) కలప (2) కాకర
   
   (3) కిటికి (4) కీర
   
   (5) కుండ (6) కూర

   పై పదాలలోని ఒకటవ పదంలోని మొదటి అక్షరం ఏమిటి?
   రెండవ పదంలోని మొదటి అక్షరం ఏమిటి?
   మూడవ పదంలోని మొదటి అక్షరం ఏమిటి?
   నాల్గవ పదంలోని మొదటి అక్షరం ఏమిటి?
   ఐదవ పదంలోని మొదటి అక్షరం ఏమిటి?
   ఆరవ పదంలోని మొదటి అక్షరం ఏమిటి?

   ఒకటవ పదంలోని మొదటి అక్షరానికి రెండవ పదంలోని మొదటి అక్షరానికి తేడాను చెప్పండి. అలాగే మూడు, నాల్గవ పదాలలోని మొదటి అక్షరాలు, ఐదు, ఆరవ పదాలలోని మొదటి అక్షరాల తేడాలను చెప్పండి.

   క – కా, కి – కీ, కు – కూ

2. కింది పదాలలోని గీతగీసిన అక్షరాల తేడాను చెప్పండి.

   <u>వ</u>రం – <u>వా</u>రం <u>చిం</u>త – <u>చీ</u>ర <u>గు</u>డి – <u>గూ</u>డు

3. ఆటాడుకుందాం.

   నేను ఇప్పుడు కొన్ని పదాలు చెబుతాను. దీర్ఘం ఉన్న పదాలు చెప్పినప్పుడు చప్పట్లు కొట్టండి. దీర్ఘం లేని పదాలు చెప్పినప్పుడు చప్పట్లు కొట్టవద్దు.

SCERT, TELANGANA

తల – తాడు, పాప – పలక, విధి – వీధి, పిండి – పీక,
మిరప – మీసం, ముడుత – మూడు, నురుగు – నూనె, పులుపు – పూవు

4. కింది అక్షరాలను కలిపి చదువండి. వాటిని పదాలుగా రాయండి.

1. జా | మ | కా | య → [ ]
2. పా | ఠ | శా | ల [ ]
3. శీ | తా | కా | లం [ ]
4. గి | ల | క [ ]
5. కు | డ | క [ ]
6. సూ | చ | న [ ]
7. గా | డి | ద [ ]
8. తు | రు | ము [ ]

5. కింది పదాలను చదువండి. ఆ పదాలలోని అక్షరాలను విడివిడిగా రాయండి.

1. పాఠం [ ] [ ]
2. చిటిక [ ] [ ] [ ]
3. తీరిక [ ] [ ] [ ]
4. మీగడ [ ] [ ] [ ]
5. పురుగు [ ] [ ] [ ]
6. కూతురు [ ] [ ] [ ]
7. మృగం [ ] [ ]
8. కూరగాయలు [ ] [ ] [ ] [ ] [ ]

SCERT , TELANGANA

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**(అ) కింది గుణింత పదాలను చదువండి. ా, ి, ీ, ు, ూ, ృ ఉన్న గుణింతాక్షరాలకు '◯' సున్నా చుట్టండి.**

| | | | | |
|---|---|---|---|---|
| కారం | కిటికి | గాలం | జింక | టాటా |
| కీటకం | కృషి | చాలా | జాతర | గీత |
| గిరక | జీతం | గృహం | తాత | దారం |
| తీగ | తిలకం | దీపం | పాప | పీపా |
| నాటకం | నిజం | బిలం | బాల | బీద |
| నీడ | యాచన | మామ | మీసం | మితం |
| రాగం | లాగడం | నూయి | లిపి | వాన |
| లీల | వీణ | శాతం | శిరం | శీతలం |
| సాహసం | సినిమా | మృగం | హారం | హింస |

**(ఆ) పైన '◯' సున్నా చుట్టిన అక్షరాలను కింది గుణింత గుర్తుల ఆధారంగా పట్టికలో రాయండి.**


| ా | ి | ీ | ు | ూ | ృ |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

SCERT, TELANGANA

(ఇ) పాఠం చదువండి. పాఠంలోని కింది గుణింతపు గుర్తులు గల అక్షరాలను పట్టికలో రాయండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

(ఈ) కింది బొమ్మలను చూడండి. బొమ్మలకు తగిన పేరును జతపరచండి.


సింహం


కాకి


పాము


కాకరకాయ


సీతాఫలం

SCERT, TELANGANA

**(ఉ) కింది పదాలు చదువండి. సరైన పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | జతర | జాతర | జతార | జాతారా |
| 2. | పాటశాల | పాఠశల | పాఠశాల | పఠశాల |
| 3. | దీపావళి | దీపవళి | దిపావళి | దీపావాళీ |
| 4. | పావురం | పవురం | పావరం | పవురాం |
| 5. | రూపాయీ | రూపాయి | రుపయి | రూపయి |

**(ఊ) కింది పదాలను సరైన పదాలతో జతపరిచి గీతలలో రాయండి.**

| | | |
|---|---|---|
| ఆకాశం | తాళం | ________ |
| సూది | మీసం | ________ |
| తలుపు | చందమామ | ________ |
| తాత | దారం | ________ |
| వంకాయ | మాటలు | ________ |
| పాప | కూర | ________ |

## III రాయడం

**(అ) కింది పట్టికలో గుణింతాక్షరాలను రాయండి.**

| | ✓ | ా | ి | ీ | ు | ూ | ృ |
|---|---|---|---|---|---|---|---|
| క | | | | | | | |
| గ | | | | | | | |
| చ | | | | | | | |
| జ | | | | | | | |
| ట | | | | | | | |
| డ | | | | | | | |
| త | | | | | | | |
| ద | | | | | | | |
| ప | | | | | | | |


SCERT, TELANGANA

| | ✓ | ా | ి | ీ | ు | ూ | ృ |
|---|---|---|---|---|---|---|---|
| బ | | | | | | | |
| మ | | | | | | | |
| య | | | | | | | |
| ర | | | | | | | |
| ల | | | | | | | |
| వ | | | | | | | |
| శ | | | | | | | |
| స | | | | | | | |
| హ | | | | | | | |

**(ఆ) కింది బొమ్మలను చూడండి వాటి పేర్లను రాయండి.**




______




______

8


______




______



______



______



______



______



______

SCERT , TELANGANA

(ఇ) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | |
|---|---|---|
| మా | సీ | రా |
| పా | త | జ |
| కూ | ల | పూ |

ఉదా: సీత, లత

(ఈ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. పాఠంలో ఏయే పండ్ల పేర్లు ఉన్నాయి?
2. మీకు తెలిసిన ఆకుకూరలు, కూరగాయల పేర్లు రాయండి.


## IV సృజనాత్మకత

(అ) మహేశ్ తన దినచర్యను ఇలా రాసుకున్నాడు. మీరు మీ దినచర్యను రాయండి.

1. నేను ఉదయం 5.00 గంటలకు నిద్ర నుండి లేస్తాను.
2. కాలకృత్యాలు తీర్చుకొని బడికి సిద్ధం అవుతాను.
3. బడిలో టీచర్ చెప్పిన పాఠాలను శ్రద్ధగా వింటాను.
4. స్నేహితులతో కలిసి సాయంత్రం ఆడుకుంటాను.
5. ఇంటికి వచ్చిన తర్వాత చదువుకుంటాను.
6. ఇంట్లోవారు చెప్పిన పనులలో సహకరిస్తాను.
7. రాత్రి 9.00 గంటలకు నిద్రపోతాను.

## V పదజాలం

(అ) 'మామిడి' తో సంబంధం ఉన్న పదాలను రాయండి. వాటితో వాక్యాలను రాయండి.




SCERT, TELANGANA

ఉదా: మామిడికాయలు పుల్లగా ఉండును.

(ఆ) కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలను రాయండి.

1. అనుమతి

2. పల్లె

| VI | భాషను గురించి తెలుసుకుందాం |
|---|---|

(అ) కింది వాక్యాలను చదువండి. క్రియాపదాల కింద గీత గీయండి.

1. జయ జామపండ్లు కోసింది.

2. పవన్ టీవి చూస్తున్నాడు.

3. రాజేశ్ రేపు సినిమాకు వెళతాడు.

పై వాక్యాలలో పనిని తెలిపే పదాలను క్రియాపదాలని ఇదివరకే తెలుసుకున్నాం కదా! ఈ వాక్యాలలోని క్రియాపదాలు కోసింది, చూస్తున్నాడు, వెళతాడు.

(ఆ) కింది వాక్యాలలోని క్రియాపదాలను గుర్తించి ఖాళీలలో రాయండి.

1. రాధ, సుధ ఆటలు ఆడుకుంటున్నారు. ____________

2. చందు పతంగి తయారు చేశాడు. ____________

3. మేరి ఎగురుతున్నది. ____________

4. రహీమ్ పుస్తకాలు కొన్నాడు. ____________

5. జబీన్ రేపు కథల పోటీలో పాల్గొంటుంది. ____________

6. వికాస్ పాట పాడుతాడు. ____________

SCERT, TELANGANA

(ఇ) ❋ పై వాక్యాలలోని క్రియాపదాల మధ్య తేడాను గమనించారా! చేశాడు, కొన్నాడు అనే క్రియాపదాలు జరిగిపోయిన పనిని తెలిచేస్తున్నాయి. జరిగిపోయిన పనిని తెలిపే క్రియాపదాలున్న వాక్యాలను "భూతకాలపు వాక్యాలు" అంటారు.

❋ ఆడుకుంటున్నారు, ఎగురుతున్నది అనే క్రియాపదాలు జరుగుతున్న పనిని తెలుపుతున్నాయి. ఇలా జరుగుతున్న పనిని తెలిపే వాక్యాలను "వర్తమానకాలపు వాక్యాలు" అంటారు.

❋ పాల్గొంటుంది, పాడుతాడు అనే క్రియాపదాలు జరుగబోయే పనిని తెలిపే వాక్యాలు. వీటిని "భవిష్యత్‌కాలపు వాక్యాలు" అంటారు.

**(ఈ) కింది వాక్యాలు చదువండి. ఈ వాక్యాలు ఏ కాలాలలో ఉన్నాయో రాయండి.**

1. సాత్విక్ చిత్రాలు గీశాడు. ______________
2. వివేక్ సూక్తులను చదువుతున్నాడు. ______________
3. సెలవుల్లో అమ్మమ్మ ఇంటికి వెళతాను. ______________
4. లహరి, లలితలు పదకేళి నింపుతున్నారు. ______________
5. మహతి ఇసుకతో గూడు కట్టింది. ______________
6. సందీప్ పండ్లరసం తాగుతాడు. ______________

## VII ప్రాజెక్టు పని

'పల్లె జీవితం' ప్రతిబింబించేలా చిత్రం గీసి తరగతిలో ప్రదర్శించండి. చిత్రం గురించి తెలుగులో చెప్పండి.

## నేనివి చేయగలనా?

| | |
|---|---|
| ◆ ఇంటి వెనుక పెరడు ఉంటే ఏం చేస్తావో చెప్పగలను. | అవును / కాదు |
| ◆ " ా, ి, ీ, ు, ూ, ృ" పదాలను గుర్తించి, చదువగలను. | అవును / కాదు |
| ◆ ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు సొంతంగా రాయగలను. | అవును / కాదు |
| ◆ దినచర్యను సొంతంగా రాయగలను. | అవును / కాదు |





**కష్టాన్ని సవాలుగా తీసుకుంటే నీవే**
**ఓ సందేశం, నీవే ఓ ఆదర్శం.**
**– స్వామి వివేకానంద**

SCERT, TELANGANA

# 4. వృథా చేయొద్దు!

**బొమ్మను చూడండి - ఆలోచించి చెప్పండి**



**కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి** ?

1. బొమ్మ చూడండి. ఏమి జరుగుతున్నదో చూడండి.
2. పై బొమ్మలోలాగ జరగడం వల్ల ఏమవుతుంది?
3. పై బొమ్మలోలాగ జరగకుండా ఉండాలంటే మనం ఏం చేయాలి?

**విద్యార్థులకు సూచనలు**

★ పాఠంలోని బొమ్మను చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదువండి. అర్థం కాని పదాలకింద గీతలు గీయండి.

★ అర్థంకాని విషయాల గురించి మీ మిత్రులతో చర్చించండి లేదా మీ ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకోండి.

SCERT, TELANGANA

(రోజా బడి నుండి వస్తూనే సంచి పక్కన పెడుతూ తల్లి దగ్గరకు వెళ్ళి అడుగుతుంది)

రోజా : (బయటకు తొంగిచూసి) అమ్మా! బయట చెత్తకుండీ దగ్గర అంతగా అన్నం, కూరలు ఎవరు పారవేసారమ్మా?

తల్లి : ఇంకెవరు? పక్కన ఫంక్షన్‌హాల్ వాళ్లు.

రోజా : ఇలా పారవేయడం ఎందుకు?

తల్లి : ఫంక్షన్ కోసమని ఎక్కువగా వండుతారు. అతిథులు తక్కువగా వస్తే మిగిలిన ఆహారపదార్థాలు అట్లా బయట పడేస్తారు. కొందరేమో ఎక్కువగా పెట్టుకొని వదిలేస్తారు.

రోజా : మరేం చేయాలి. అంతా తినలేరు కదా!



SCERT TELANGANA

తల్లి : అయ్యో! పడేయడం ఎందుకు? మన కాలనీలో ఎంతోమంది పూటగడవని పేదవాళ్లు ఉన్నారు కదా! వాళ్లను పిలిచి పెట్టొచ్చు. అన్నం కోసం రోజు బిక్షగాళ్లు కూడా తిరుగుతారు. వాళ్లకైనా పెట్టొచ్చు.

రోజా : అమ్మా! వృథా అంటే ఏంటి?

తల్లి : మీ బడిలో మధ్యాహ్న భోజనం పెడతారుకదా! ప్లేట్లలో పెట్టుకున్న అన్నం కూరలు మొత్తం తినేస్తారా? కొంత పడేస్తారా?

రోజా : మొత్తం తినం. కొంత పడేస్తాం.

తల్లి : చూశావా! అవసరానికి మించి ఖర్చుచేస్తూ, ఎవరికీ ఉపయోగపడకుండా దుబారా చేయడాన్ని వృథా అంటారు. విలువైన వాటిని వృథా చేయడం వలన చాలా నష్టం రోజా!

రోజా : అమ్మా! అన్నం నిజంగానే విలువైందా?

తల్లి : చాలా విలువైనది. దాని వెనుక ఉన్న రైతుల కష్టానికి విలువ కట్టలేము రోజా!

రోజా : అలాగా! ఈ వృథాను నివారించేది ఎట్లా అమ్మా! నేనేమైనా చేయగలనా?

తల్లి : చేయవచ్చు. స్కూల్లో మీ స్నేహితులందరికీ వృథా గురించి చెప్పి, అవసరమైనంతనే పెట్టించుకునేలా, ప్రయత్నించొచ్చు!

రోజా : బాగా చెప్పావమ్మా. రేపటినుండి నేను బడిలో ఈ విషయాన్ని చెప్పి, అందర్నీ మార్చుతాను.

SCERT, TELANGANA



# భాషాసామర్థ్యాల సాధన

## I వివి, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం

**(అ) మీ ఇంటికి అతిథులు వస్తే ఎలాంటి మర్యాదలు చేస్తారో చెప్పండి.**

**(ఆ) ధ్వని గుర్తింపు కృత్యాలు.**

1. కింది పదాలు వినండి. వాటిలోని అక్షరాలు చెప్పండి.

(1) గెలుపు (2) దేవుడు

(3) మైదాకు (4) గొడుగు

(5) భోజనం (6) గౌరవం

పై పదాలలోని ఒకటవ పదంలోని మొదటి అక్షరం ఏమిటి?
రెండవ పదంలోని మొదటి అక్షరం ఏమిటి?
మూడవ పదంలోని మొదటి అక్షరం ఏమిటి?
నాల్గొవ పదంలోని మొదటి అక్షరం ఏమిటి?
ఐదవ పదంలోని మొదటి అక్షరం ఏమిటి?
ఆరవ పదంలోని మొదటి అక్షరం ఏమిటి?

ఒకటవ పదంలోని మొదటి అక్షరానికి రెండవ పదంలోని మొదటి అక్షరానికి తేడాను చెప్పండి. అలాగే నాలుగు, ఐదు పదాలలోని మొదటి అక్షరాలకు తేడాలను గమనించండి.

క – కా, కి – కీ, కు – కూ

2. కింది పదాలలోని గీతగీసిన అక్షరాల తేడాను చెప్పండి.

చెరువు – చేను కొడుకు – కోట మైదాకు – మౌనం

3. ఆటాడుకుందాం.

నేను ఇప్పుడు కొన్ని పదాలు చెబుతాను. ఎత్వం దీర్ఘం ఉన్న పదాలు చెప్పినప్పుడు చేయి పైకి ఎత్తండి. ఎత్వం పదాలు చెప్పినప్పుడు చేయి దించండి. ఐత్వం పదాలు చెప్పినప్పుడు చప్పట్లు కొట్టండి.

గెల – గేదె, రెండు – రేగుపండు, తెలుపు – తేలు, నెల – నేల,

కొలను – కోటు, శైలి – శౌరి, రైతు – రౌతు

SCERT, TELANGANA

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**(అ) కింది గుణింత పదాలను చదువండి. ె, ే, ై, ొ, ో, ౌ ఉన్న గుణింతాక్షరాలకు '◯' సున్నా చుట్టండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| కేరళ | తేనె | నెమలి | నైజం | పొలం | గౌరవం |
| తెలుగు | పేరు | మేను | పోరు | కౌరవులు | లౌకికం |
| పైరు | పొడి | సౌధం | బైరాగి | హైమ | రోలు |
| రైలు | పెరుగు | బెండ | నేను | శొంఠి | చేప |
| పొలుసు | తోడు | జోల | చౌక | దోమ | తాడు |
| తొండ | పేను | నౌకరు | దొండ | గౌతముడు | పౌరుషం |
| వేరు | రేసు | తెలంగాణ | వేప | గౌను | రైతు |
| దెస | దోసకాయ | జేజేలు | తైలం | మౌనిక | సోపతి |

**(ఆ) పైన '◯' సున్నా చుట్టిన అక్షరాలను కింది గుణింత గుర్తుల ఆధారంగా పట్టికలో రాయండి.**

| ె | ే | ై | ొ | ో | ౌ |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

SCERT, TELANGANA

(ఇ) కింది అక్షరాలను కలిపి చదువండి. వాటిని పదాలుగా రాయండి.

1. వె | లు | గు →
2. రే | గు | పం | డు →
3. మై | దా | కు →
4. గొ | డు | గు →
5. దో | స | కా | య →
6. మౌ | న | ము →
7. కే | ర | ళ →
8. పె | స | లు →

(ఈ) కింది పదాలు చదువండి. ఆ పదాలలోని అక్షరాలను విడివిడిగా రాయండి.

1. కెరటం →
2. విజేత →
3. తైలము →
4. బొంగరం →
5. సోమరి →
6. పౌరుడు →
7. నౌకరి →
8. కోటి రూపాయలు →

(ఉ) కింది పదాలు చదువండి. సరైన పదానికి '◯' చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| 1. | మేరుపు | మెరుపు | మెరూపూ | మెరపు |
| 2. | జోకరు | జొకరు | జొకారు | జోకారు |
| 3. | పైసాలు | పైసాలూ | పైసలు | పైసలూ |
| 4. | మేఘము | మెఘము | మెఘమూ | మైఘము |



SCERT, TELANGANA

**(ఊ) కింది పదాలను సరైన పదాలతో జతపరిచి గీతలలో రాయండి.**

| | | |
|---|---|---|
| దొంగ | టైరు | ______________ |
| చేప | మైదాకు | ______________ |
| సైకిలు | జైలు | ______________ |
| చేయి | చెరువు | ______________ |

## III రాయడం

**(అ) కింది పట్టికలో గుణింతాక్షరాలను రాయండి.**

| | ె | ే | ై | ొ | ో | ౌ |
|---|---|---|---|---|---|---|
| క | | | | | | |
| గ | | | | | | |
| చ | | | | | | |
| జ | | | | | | |
| ట | | | | | | |
| డ | | | | | | |
| త | | | | | | |
| ద | | | | | | |
| ప | | | | | | |
| బ | | | | | | |
| మ | | | | | | |
| య | | | | | | |
| ర | | | | | | |
| ల | | | | | | |
| వ | | | | | | |
| శ | | | | | | |
| స | | | | | | |

SCERT, TELANGANA


**(ఆ) పాఠం చదువండి. కింది గుణింతపు గుర్తులు గల అక్షరాలను పాఠంలో వెతికి పట్టికలో రాయండి.**

| ె | ే | ై | ొ | ో | ౌ |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

**(ఇ) కింది బొమ్మలను చూడండి. బొమ్మలకు తగిన పేరును జతపరచండి.**



నెమలి



మొసలి



చేప



గౌను



మైదాకు

SCERT, TELANGANA

## IV సృజనాత్మకత

**(అ) కింది నమూనా పోస్టర్ చూడండి. మీరు ఇలాంటి ఒక పోస్టర్ తయారుచేయండి.**

గ్రామ ప్రజలారా జాగ్రత్త పడండి! విద్యుత్తును పొదుపుగా వాడండి!

**విద్యుత్తు వినియోగదారులకు విజ్ఞప్తి**

**విద్యుత్తును వృథా చేయకండి.**

- పగటిపూట బల్బులు వేసుకోకండి.
- సి.యఫ్.ఎల్ బల్బులను మాత్రమే వాడండి.
- గాలి, వెలుతురు కోసం కిటికీలు తెరిచి ఉంచండి.
- ఇంట్లో లేనప్పుడు విద్యుత్తును నిలిపి వేయండి.
- మాటిమాటికీ ఫ్రిజ్‌ను తెరువవద్దు.
- విద్యుత్తును ఆదాచేసే పరికరాలను వాడండి.
- మైక్రోఓవెన్, ఎలక్ట్రిక్ కుక్కర్, మిక్సీ, ఏ.సి. లాంటివి తక్కువగా వినియోగించండి.

గ్రామ పంచాయతి,
చెన్నూర్

**(ఆ) నీరు / కాలం / ఇంధనం... లాంటివి వృథా చేయకూడదని ఒక పోస్టర్ తయారుచేయండి. ప్రదర్శించండి.**

## V పదజాలం

**(అ) కింది పదాలతో సొంత వాక్యాలను రాయండి.**

1. వృథా ______________________
2. అతిథులు ______________________
3. చెత్తబుట్ట ______________________
4. ఆహార పదార్థాలు ______________________

**(ఆ) కింది పదాలలో వేరుగా ఉన్న పదాన్ని గుర్తించండి.**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | లడ్డు, | గులాబ్‌జామ్, | ఖార, | బాదుషా |
| 2. | బడి, | పుస్తకాలు, | గంట, | మంచం |
| 3. | ఆవు, | సింహం, | మేక, | బర్రె |
| 4. | తలకాయ, | కాకరకాయ, | బీరకాయ, | బెండకాయ |

SCERT TELANGANA


## VI భాషను గురించి తెలుసుకుందాం


**(అ) ఈ పాఠంలోని క్రియాపదాలు కింద ఉన్నాయి. గమనించండి.**

పడేశారు, తిరుగుతున్నాయి, మార్చుతాను. ఈ పదాలు వాక్య భావాన్ని పూర్తయినట్లుగా తెలుపుతున్నాయి కదా! ఇట్లా వాక్య భావాన్ని పూర్తిగా తెలిపే క్రియాపదాలను “సమాపక క్రియలు” అంటారు.

**(ఆ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు రాయండి.**




 ______  ______  ______

 ______  ______  ______

 ______  ______  ______

SCERT, TELANGANA

**(ఇ) బొమ్మలకు బదులు పదాలతో వాక్యాలు రాయండి.**

1. చెరువులో  ఉన్నాయి. ______
2.  అందంగా నాట్యం చేస్తుంది. ______
3. పిల్లలు వానలో  పట్టుకున్నారు. ______
4.  కి పెద్దతోక ఉన్నది. ______

**(ఈ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. వృథా చేయడం అంటే ఏమిటి?
2. రోజా పిల్లలకు ఏ విషయాలు చెప్పి మార్చాలనుకుంది?

పిలిచి, తిని, వచ్చి ఇటువంటి క్రియాపదాలు పూర్తికాని పనిని తెలిపే పదాలు. ఈ పదాలు వాక్యభావాన్ని అసంపూర్తిగా తెలిపే క్రియాపదాలు. వీటిని 'అసమాపక క్రియలు' అంటారు.

**(ఉ) మీరు రోజు రకరకాల పనులు చేస్తుంటారు కదా! పనులను తెలియజేసే క్రియాపదాలను రాయండి. వాటికి అసమాపక క్రియాపదాలు రాసి వాటితో వాక్యాలు రాయండి.**

ఉదా:- చదివి – చదివాను, కొని – కొన్నాను, చూసి – చూశాను.

నేను హాస్య కథల పుస్తకం కొని, పూర్తిగా చదివాను.

**(ఊ) కింది వాక్యాలలో సమాపక, అసమాపక క్రియలను గుర్తించండి.**

1. రవి జామకాయలు ఎగిరి, కోసుకున్నాడు.
2. జయ టీవి చూస్తూ, అన్నం తిన్నది.
3. మామ బొమ్మలు తెచ్చి, పాపకు ఇచ్చాడు.
4. విలియం సూక్తి చదివి, వినిపించాడు.

## VII ప్రాజెక్టు పని

మీ గ్రామంలో ఏఏ అంశాలమీద పోస్టర్లు వేశారో అవి వేటికి సంబంధించినవో వాటిలోని వివరాలు రాయండి. తరగతిలో చెప్పండి.

## నేనివి చేయగలనా?

| | |
|---|---|
| ◆ అతిథులు వస్తే ఎలాంటి మర్యాదలు చేస్తారో చెప్పగలను. | అవును / కాదు |
| ◆ ె, ే, ై, ొ, ో, ౌ పదాలను గుర్తించి, చదువగలను. | అవును / కాదు |
| ◆ ఇచ్చిన ప్రశ్నలకు సొంతంగా జవాబులు రాయగలను. | అవును / కాదు |
| ◆ పోస్టర్‌ను తయారు చేయగలను. | అవును / కాదు |




పట్టుదల వదలకుండా చేసే ప్రయత్నం
చివరకు విజయాన్ని చేకూరుస్తుంది.
ఒక్కరోజులో దేన్ని సాధించలేము.
– స్వామి వివేకానంద



SCERT, TELANGANA

# 5. పాలు తాగని పిల్లి

## బొమ్మను చూడండి - ఆలోచించి చెప్పండి



SCERT, TELANGANA

## కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి ?

1. బొమ్మలో ఉన్న పక్షి, జంతువు ఏది?
2. అవి ఏం చేస్తున్నాయి?
3. పై బొమ్మనుబట్టి మీకేమి అర్థమౌతున్నది?

## విద్యార్థులకు సూచనలు

★ పాఠంలోని బొమ్మను చూడండి. విషయాన్ని ఊహించండి.

★ పాఠాన్ని చదువండి. అర్థంకాని పదాల కింద గీతలు గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడిగి తెలుసుకోండి.

విజయనగర సామ్రాజ్యంలో నివసిస్తున్న ప్రజలకు ఒక సమస్య వచ్చిపడింది. నగరంలో ఎలుకల బాధ ఎక్కువైంది. ఈ సమస్య నుండి బయటపడటానికి రాయలవారు ఉపాయం వేశాడు. ప్రజలతోపాటు తన ఉద్యోగులకు, కవులకు పిల్లులను ఉచితంగా ఇచ్చి, పెంచమని చెప్పాడు.

పిల్లులను పెంచడానికి అవసరమయ్యే పాల కోసం ప్రతి ఉద్యోగికి ఒక ఆవును ఇచ్చాడు. కవులందరితోపాటు రామకృష్ణునికి కూడ ఒక ఆవు, ఒక పిల్లిని పెంచమని అప్పగించాడు. రామకృష్ణుడు పిల్లికి సరిగా పాలు తాగించక, తిండి పెట్టక, ఆవు పాలను తమ కుటుంబ అవసరాలకు వినియోగించసాగాడు. కొన్నాళ్ళకు సరైన ఆహారం లేక పిల్లి బక్కచిక్కిపోయింది. ఆకలి తీర్చుకోవడం కోసం ఆ పిల్లి రాత్రంతా మేల్కొని రామకృష్ణుడి ఇంట్లో ఉన్న ఎలుకలనే కాక అతని ఇంటి చుట్టుపక్కన ఇళ్ళలో ఉన్న ఎలుకలను తినేస్తూ వచ్చింది. కొన్నాళ్ళకి ఆ ప్రాంతంలో ఒక్క ఎలుక కూడా కనిపించకుండా పోయింది. ఆ పిల్లికి తినడానికి ఆహారం లేక బలహీనమై నడవలేని పరిస్థితుల్లోకి వచ్చింది.

ఒకరోజు కృష్ణదేవరాయలు తాను ఇచ్చిన పిల్లులను ఎవరైతే బాగా పెంచారో వారికి తగిన బహుమతి ఇస్తానని ప్రకటించాడు. పిల్లులను పెంచుతున్న వారంతా పౌర్ణమి నాటికి తమ పిల్లులను తీసుకొని ఆస్థానానికి రావలసిందిగా ఆజ్ఞాపించాడు.

ఈ ప్రకటనను విన్న రామకృష్ణుడు ఆలోచనలో పడ్డాడు.

"ఆవు పాలను నేను నా కుటుంబ సభ్యులు హాయిగా తాగేశాము. ఈ పిల్లికి ఒక్కరోజు కూడా పాలు పోయలేదు. దీన్ని తీసుకెళ్ళి రాయలవారికి చూపిస్తే వారు నన్ను శిక్షించవచ్చు. జరిమానా కూడా విధించవచ్చు. ఈ గండం నుండి ఎలాగైనా బయటపడాలి" అని ఆలోచించసాగాడు.

చాలాసేపు ఆలోచించగా రామకృష్ణునికి ఒక ఉపాయం తట్టింది. వెంటనే భార్యను ఒక గిన్నెలో వేడి వేడి పాలు తీసుకురమ్మని చెప్పాడు. ఆమె ఒక గిన్నెలో వేడి వేడి పాలు తీసుకొని వచ్చింది. రామకృష్ణుడు ఆ పాలగిన్నె పిల్లి ముందు పెట్టాడు. పాలను చూసిన వెంటనే పిల్లి ఎంతో ఆనందంతో తాగడానికి ముందుకు వచ్చింది. పాలు వేడి వేడిగా ఉండడం వలన మూతి కాలి అరుస్తూ పారిపోయింది. దానిని మళ్ళీ తీసుకువచ్చి పాల దగ్గర విడిచిపెట్టాడు. ఎన్నిసార్లు ప్రయత్నం చేసినా ఆ పిల్లి పాలు తాగలేదు. అది పాలను చూసి ముఖం తిప్పుకుని పారిపోయేది. ఇదంతా చూసిన రామకృష్ణుడు తన ఎత్తుగడ పనిచేసిందని ఎంతో ఆనందించాడు.

పౌర్ణమిరోజు అందరూ తమ పిల్లులను తీసుకుని సభకు వచ్చారు.



SCERT, TELANGANA


అందరి పిల్లులు బాగా ఉన్నాయి. రామకృష్ణుడి దగ్గర ఉన్న పిల్లి మాత్రం బలహీనంగా ఉంది. రాయలవారు గమనించి కారణం అడిగాడు.

రామకృష్ణుడు వినయంగా "మహాప్రభూ! ఈ పిల్లిని పెంచడంలో నేను పడిన తిప్పలు అన్నీ ఇన్నీ కావు. ఈ పిల్లి అసలు పాలను ముట్టదు. ఎప్పుడూ దీని దృష్టి ఎలుకల మీదే ఉంటుంది. దీని పుణ్యమా అని మా ఇంట్లో, మా చుట్టుపక్కల ఒక్క ఎలుక కూడా లేదు. కావున మేము అందరం హాయిగా నివసిస్తున్నాము" అన్నాడు.

రామకృష్ణుడి మాటలు విన్న ఆ సభలో ఉన్న అందరూ ఎంతో ఆశ్చర్యపోయారు.

రాయలవారు వెంటనే గిన్నెలో పాలు తెప్పించాడు. రామకృష్ణుని పిల్లి పాలను చూడగానే వెనుకకు పరుగెత్తసాగింది. అది చూసి రామకృష్ణకవి మాటలు నిజమేనని అంతా నమ్మారు. కాని రాయలవారు పిల్లిని తన దగ్గరకు తెప్పించుకున్నారు. దాని నోరు పరీక్షించగా దాని మూతిమీద కాలిన మచ్చలు కనబడ్డాయి. అంతేకాక పిల్లి నాలుక చివర వాతలు పడినట్లు కనిపించింది. వాటిని చూసిన రాయలవారు "ఇదేమిటి" అని అడిగాడు. రామకృష్ణుడు జరిగిన విషయమంతా చెప్పాడు.

"మీరు పిల్లినిచ్చి మా ఎలుకల బాధ పోగొట్టడమేకాక మాకు నిత్యమూ కావాల్సిన పాలు, పెరుగు, నెయ్యి మొదలగు వాటికి లోటు కలగకుండా ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు. నా పిల్లివలె ఇచ్చట ఉన్న ఏ పిల్లి అయినా ఎలుకలను పట్టి చంపగలదేమో పరీక్ష పెట్టి చూడండి" అన్నాడు రాయలవారితో. రామకృష్ణుని మాటలు విని రాయలవారు అధికంగా బలిసిన పిల్లులు తెచ్చినవారిని విచారించగా వారి ఇళ్లలో ఇంకనూ ఎలుకల బాధ పూర్తిగా పోలేదని తెలుసుకున్నాడు. రామకృష్ణుని ఇంట్లో, పరిసరాలలో విచారించగా వారికి ఎలుకల బెడద ఏమాత్రం లేదని తెలుసుకున్నాడు. రాయలవారు రామకృష్ణుడు చేసిన పని మంచిదే అని భావించాడు. రామకృష్ణుని తెలివికి, సమయస్ఫూర్తికి మెచ్చుకుని పదివేల వరహాలు బహుమతిగా ఇచ్చాడు.





SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I వివి, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం

**(అ) 'పాలు తాగని పిల్లి' కథను మీ సొంతమాటల్లో చెప్పండి.**

**(ఆ) రామకృష్ణుని తెలివిని రాయలవారు ఎందుకు మెచ్చుకున్నారు?**

**(ఇ) ధ్వని గుర్తింపు కృత్యాలు.**

1. పిల్లలూ! పాఠంలో 'క్క' ఒత్తుతో వచ్చిన పదాలను చెప్పండి.

   ఒక్క, బిక్కచిక్కి

   'ఒక్క' - పదంలో ఎన్ని అక్షరాలున్నాయి?

   ఒకటవ అక్షరం ఏది?

   రెండవ అక్షరం ఏది?

   రెండవ అక్షరంలో ఏ అక్షరానికి ఏ ఒత్తు వచ్చింది?

   'ఒక్క' పదాన్ని 'క-్క' ఒత్తు లేకుండా పలకండి.

   'ఒక-ఒక్క' పదాలను స్పష్టమైన తేడాతో పలకండి.

   ఒక అక్షరానికి (హల్లుకు) అదే అక్షరం (హల్లు) ఒత్తుగా రావడాన్ని 'ద్విత్వాక్షరం' అంటారు.

2. పైవిధంగానే మొక్క, పచ్చన, సజ్జ, అట్ట, గడ్డ, అత్త, అద్దం, సన్నని పదాలలోని ద్విత్వాక్షరాన్ని పిల్లలచే చెప్పించండి.

3. ఆట ఆడుదాం

   పిల్లలూ! ఇప్పుడు నేను కొన్ని పదాలను చెప్తాను. ద్విత్వాక్షర పదాలు చెప్పినపుడు రెండుసార్లు చప్పట్లు కొట్టండి. ద్విత్వాక్షరం లేని పదాలు చెప్పినపుడు ఒకసారి చప్పట్లు కొట్టండి.

   పకపక - పక్కపక్క - తగు - తగ్గు - అచట - అచ్చట - పుట - పుట్ట

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం


**(అ) పాఠంలోని ద్విత్వాక్షర పదాలకు '◯' సున్నా చుట్టండి.**

**(ఆ) కింది పదాలలో ద్విత్వాక్షరానికి '◯' సున్నా చుట్టండి.**

| | | | | |
|---|---|---|---|---|
| అక్క | ముచ్చట | అగ్గువ | మచ్చిక | వడ్డన |
| గజ్జెలు | కట్టడం | ఉత్తరం | మద్దెల | పన్నాగం |

SCERT, TELANGANA

**(ఇ) కింది అక్షరాలను కలుపుతూ చదువండి. రాయండి.**




**(ఈ) కింది పదాలలో గీతగీసిన అక్షరాల మధ్య తేడా గమనిస్తూ చదువండి.**

| | | |
|---|---|---|
| పకన – పక్కన | సజలు – సజ్జలు | సుదులు – సుద్దులు |
| తగు – తగ్గు | పటణం – పట్టణం | కను – కన్ను |
| పచిక – పచ్చిక | సుతె – సుత్తె | |

**(ఉ) కింది అక్షరాలను కలిపి చదువండి. వాటిని పదాలుగా రాయండి.**

1. చు | క్క | లు →
2. అ | గ్గ | వ →
3. ప | చ్చి | క →
4. మ | జ్జి | గ →
5. క | ట్ట | డం →
6. గ | డ్డ | పా | ర →
7. వి | త్త | నం →
8. సు | ద్ద | వా | గు →
9. వి | న్న | పం →

SCERT, TELANGANA

**(ఊ) కింది పదాలు చదువండి. ఆ పదాలలోని అక్షరాలను విడివిడిగా రాయండి.**

1. లెక్క → ☐ ☐
2. సిగ్గు → ☐ ☐
3. మట్టసం → ☐ ☐ ☐
4. నత్తనడక → ☐ ☐ ☐ ☐ ☐
5. పున్నమి → ☐ ☐ ☐

**(ఋ) కింది వాక్యాలను చదువండి. పాఠం ఆధారంగా వరుస క్రమంలో రాయండి.**

1. పిల్లికి అవసరమైన పాలకోసం ఆవులను కూడా ఇచ్చాడు.
2. మూతికాలిన పిల్లి పాలను చూస్తే చాలు భయపడసాగింది.
3. రాయలు కవులకు, ఉద్యోగులకు పిల్లులను ఇచ్చి పెంచమని చెప్పాడు.
4. రామకృష్ణుని తెలివికి మెచ్చి బహుమతి ఇచ్చాడు.
5. రాయలవారు అసలు విషయాన్ని గ్రహించాడు.
6. రామకృష్ణుడు పాలు పోయకపోవడం వల్ల పిల్లి బలహీనమై పోయింది.

1. ______________________
2. ______________________
3. ______________________
4. ______________________
5. ______________________
6. ______________________

**(ౠ) కింది పేరాను చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

చాలాసేపు ఆలోచించగా రామకృష్ణునికి ఒక ఉపాయం తట్టింది. వెంటనే తన భార్యకు ఒక గిన్నెలో వేడివేడి పాలు తీసుకురమ్మని చెప్పాడు. ఆమె ఒక గిన్నెలో వేడివేడి పాలు తెచ్చింది. రామకృష్ణుడు ఆ పాలగిన్నెను పిల్లి ముందు పెట్టాడు. పాలను చూసిన వెంటనే పిల్లి ఎంతో ఆనందంతో పాలను తాగడానికి ముందుకు వచ్చింది. పాలు వేడివేడిగా ఉండడం వలన మూతి కాలి అక్కడి నుండి

SCERT, TELANGANA

అరుస్తూ పారిపోయింది. దానిని మళ్ళీ తీసుకువచ్చి పాల దగ్గర విడిచిపెట్టాడు. ఎన్నిసార్లు ప్రయత్నం చేసినా ఆ పిల్లి పాలు తాగలేదు. అది పాలను చూసి ముఖం తిప్పుకుని రామకృష్ణుడి నుండి తప్పించుకోవాలని ప్రయత్నించింది. ఇదంతా చూసిన రామకృష్ణుడు తన ఎత్తుగడ పని చేసిందని ఎంతో ఆనందించాడు.

1. రామకృష్ణుడు భార్యకు ఏమి చెప్పాడు?

2. పిల్లి ఎందుకు ఆనందించింది?


3. పిల్లి ఎందుకు పారిపోయింది?

4. పిల్లి రామకృష్ణుడి నుండి తప్పించుకోవాలని ఎందుకు ప్రయత్నం చేసింది?

5. రామకృష్ణుడు ఎందుకు ఆనందించాడు?

## III రాయడం

**(అ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లలో లోపించిన అక్షరాన్ని '☐' లో రాయండి.**



– కు ☐



– పు ☐ కాయ


SCERT, TELANGANA



– పి ☐




– గొ ☐ లి



– న ☐



– అ ☐



– క ☐

**(ఆ) కింది బొమ్మలను చూడండి. పదాలు రాయండి.**



________________



________________



________________

SCERT, TELANGANA







(ఇ) చిత్రాన్ని చూసి వాక్యం రాయండి.











SCERT, TELANGANA

**(ఈ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. రాయలవారు వేసిన ఉపాయం ఏమిటి?

2. రామకృష్ణుని పిల్లి బక్కచిక్కిపోవడానికి కారణం తెలపండి.

3. రామకృష్ణుని పిల్లి పాలను చూస్తే ఎందుకు వెనక్కు పరుగెత్తింది?

## IV సృజనాత్మకత

**(అ) వివిధ పండుగలు, పుట్టినరోజు వంటి వేడుకల సందర్భాలలో గ్రీటింగ్ కార్డుల రూపంలో శుభాకాంక్షలు తెలుపుతారుకదా! అటువంటి 'గ్రీటింగ్ కార్డు' ఒకటి చూడండి.**

### గ్రీటింగ్ కార్డ్

**ప్రియమైన రామూ!**

**దీపాల వరుస కాంతులు - ఇంటింటా లక్ష్మీదేవి పూజలు**
**సిరిసంపదల రాసులు - టపాసుల వెలుగులు**

**చెడుపై మంచి విజయానికి ప్రతీక 'దీపావళి'.**
**మీకు, మీ కుటుంబసభ్యులకు 'దీపావళి' శుభాకాంక్షలు.**

**నీ ప్రియ మిత్రుడు**
**కమల్**
**7వ తరగతి**

**(ఆ) మీకు ఇష్టమైన పండుగ/వేడుక గురించి గ్రీటింగ్ కార్డ్ తయారుచేసి తరగతిలో ప్రదర్శించండి.**

SCERT TELANGANA

## V పదజాలం

**(అ) కింది పదాలకు సొంతవాక్యాలు రాయండి.**

1. ఉపాయం : ______________________
2. బక్కచిక్కి : ______________________
3. ప్రయత్నం : ______________________
4. పౌర్ణమి : ______________________
5. తెలివి : ______________________

**(ఆ) కింది వాక్యాల్లోని గీత గీసిన పదాలకు అర్థాలను రాయండి.**

1. కారును వేగంగా నడిపినందుకు రాముకు ట్రాఫిక్ పోలీస్ జరిమానా విధించాడు.

   జరిమానా = ______________

2. నిత్యం వ్యాయామం చేయడం ఆరోగ్యానికి మంచిది.

   నిత్యం = ______________

3. ఎండాకాలంలో దొంగల బెడద ఎక్కువ.

   బెడద = ______________

**(ఇ) కింది పదాల వరుసలో సంబంధంలేని పదాన్ని గుర్తించండి. దాని కింద గీత గీయండి.**

1. ఎలుక, పిల్లి, పెరుగు, బియ్యం, పాలు
2. భార్య, కుమారుడు, కూతురు, భర్త, అత్త
3. భటుడు, సైనికుడు, జవాను, మంత్రి, బంటు
4. పాలు, ఆవు, పెరుగు, వెన్న, నూనె

## VI భాషను గురించి తెలుసుకుందాం

**(అ) కింది వాక్యాలను చదువండి. గీత గీసిన అక్షరాలను, పదాలను గుర్తించండి.**

1. చింతచిగురు, పూత, కాయ, పండ్లతో ఎన్నో వంటకాలు చేస్తారు.
2. రాజు కొరకు విమల బ్యాట్ తెచ్చింది.
3. తెల్లకాగితాల కొరకు నేను దుకాణానికి వెళ్లాను.

SCERT, TELANGANA

4. శ్రీను చెట్లకు నీరు పోశాడు.

5. పాండవుల యొక్క దూతగా కృష్ణుడు కౌరవుల సభకు వెళ్ళాడు.

పై వాక్యాలలో గీత గీసిన అక్షరాలను, పదాలను గమనించారు కదా! ఇవి లేకుంటే వాక్యాలు పూర్తి అర్థాన్ని ఇవ్వడం లేదు కదా! అంటే ఇవి వాక్యంలో పదాల మధ్య సంబంధాన్ని ఏర్పరుస్తున్నాయి. ఇలాంటి అక్షరాలను, పదాలను 'విభక్తి ప్రత్యయాలు' అంటారు.

**(ఆ) కింది వాక్యాలు చదువండి. విభక్తి ప్రత్యయాల కింద గీత గీయండి.**

1. సుధ వాళ్ళ నాన్నతో కలిసి బజారుకు వెళ్ళింది.
2. రావణుని చంపడం కొరకు రాముడు లంకకు వెళ్ళాడు.
3. మన గురించి మనం ఆలోచించుకోవాలి.
4. శివుని యొక్క వాహనం నంది.

## VII ప్రాజెక్టు పని

ఈ పాఠం ద్వారా తెనాలి రామకృష్ణుని హాస్యకథను తెలుసుకున్నారు కదా! తెనాలి రామకృష్ణుని మరొక హాస్యకథను సేకరించండి. చార్ట్‌పై రాసి తరగతిలో ప్రదర్శించండి.

## నేనివి చేయగలనా?

- పాలు తాగని పిల్లి కథను సొంత మాటల్లో చెప్పగలను. అవును / కాదు
- ద్విత్వాక్షరాలను గుర్తించగలను. ద్విత్వాక్షర పదాలను చదువగలను. అవును / కాదు
- పాఠ్యాంశం ఆధారంగా ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయగలను. అవును / కాదు
- ఇష్టమైన పండుగ/వేడుక గురించి గ్రీటింగ్ కార్డ్ తయారుచేయగలను. అవును / కాదు





సమయస్ఫూర్తి, చాకచక్యం ఎంతటి కఠినమైన పరిస్థితులనుంచైనా కాపాడగలుగుతుంది.

SCERT, TELANGANA

# ౬. పిలుపు

**బొమ్మను చూడండి - ఆలోచించి చెప్పండి**



SCERT TELANGANA

**కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి ?**

1. పై చిత్రంలో కనిపిస్తున్నది ఎవరు?
2. మనకు అన్నం పెడుతున్నది ఎవరు?
3. పంటలు పండాలంటే ఏమేమి పనులు చేయాలి?
4. రైతు పంటలు పండించకపోతే ఏమవుతుంది?

**విద్యార్థులకు సూచనలు**

★ పాఠంలోని బొమ్మను చూడండి. దాని గురించి మాట్లాడండి.

★ మీ ఉపాధ్యాయుడు గేయాన్ని చదువుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి.

★ గేయం చదువండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీతగీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయునిగాని అడిగి తెలుసుకోండి.

పల్లెటూళ్ళు చల్లగుండగ
ఎల్లతావుల చల్లదనమే
కల్లకపటము లెరుగనట్టి
పల్లెలను కాపాడరమ్మోయ్!

అన్నదాతగు రైతుబిడ్డకు
ఉన్న ఆపద లరసి నీవు
అన్ని విధముల సహకరించగ
అన్నవై పరుగెత్తిరావోయ్!

వస్త్రకారుడు నేతబిడ్డ
వసతిలేని పల్లెకూలి
మసలలేకను డస్సిపోయిన
గ్రామసీమకు తరలవోయ్!




SCERT TELANGANA

కందలన్నియు పిండుకున్నా
నిండదోయీ కడుపు వారికి
అండలేకను యున్న ప్రజలను
క్రుంగకుండగ చూడవోయ్!

ధాన్యలక్ష్మితొ వెలిగె పల్లెలు
పాడిపంటల కులుకు సీమలు
నేడు మ్రోడయి నిలిచియున్న
గ్రామసీమల గతులు గనవోయ్!

నేటి భారతదేశమునకు
పల్లెసీమలె పట్టుగొమ్మలు
అట్టి పల్లెల వృద్ధికొరకై
గట్టి దీక్షను పూనుమోయ్!

– పి.వి. రామనర్సయ్య
('రశ్మి' గీతాల సంపుటి నుండి)



SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I వివి, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం

**(అ) 'పిలుపు' గేయాన్ని రాగంతో అభినయిస్తూ పాడండి.**

**(ఆ) 'పిలుపు' గేయ భావాన్ని సొంతమాటల్లో చెప్పండి.**

**(ఇ) పల్లెల బాగుకొరకు గట్టి దీక్షను ఎందుకు పూనాలి?**

**(ఈ) ధ్వని గుర్తింపు కృత్యాలు.**

1. పిల్లలూ! గేయంలో 'ల- ್ಲ' ఒత్తు ద్విత్వాక్షరం వచ్చిన పదాలు చెప్పండి.

పల్లెటూళ్ళు, చల్లగుండగ, ఎల్లతావుల, చల్లదనమే, కల్లకపటం.......

పైపదాలలో ఒకటవ అక్షరం ఏది?

రెండవ అక్షరం ఏది?

మూడవ అక్షరం ఏది?

నాల్గవ అక్షరం ఏది?

రెండవ అక్షరంలో ఏ అక్షరానికి ఏ ఒత్తు వచ్చింది?

'చల్లదనం' పదాన్ని 'ల్ల' ఒత్తు లేకుండా పలుకండి.

'చలదనం - చల్లదనం' పదాలను స్పష్టమైన తేడాతో పలుకండి.

ఒక అక్షరానికి (హల్లుకు) అదే అక్షరం (హల్లు) ఒత్తుగా రావడాన్ని ద్విత్వాక్షరం అంటారు.

2. పైవిధంగానే కప్ప, కొబ్బరి, గుమ్మడి, అయ్య, తొర్ర, గవ్వ, లెస్స పదాలలోని ద్విత్వాక్షరాలను పిల్లలతో చెప్పించండి.

3. ఆట ఆడుదాం

పిల్లలూ! ఇప్పుడు నేను కొన్ని పదాలను చెప్తాను. ద్విత్వాక్షర పదాలు చెప్పినపుడు కుడిచేతిని పైకి లేపండి. ద్విత్వాక్షరం లేని పదాలు చెప్పినపుడు కుడిచేతిని ముందుకు సాచండి.

నొపి-నొప్పి, మబు-మబ్బు, అమ-అమ్మ, పొయి-పొయ్యి, కర-కర్ర, పలకి-పల్లకి, అవ-అవ్వ, లెస-లెస్స.

SCERT, TELANGANA

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**(అ) పాఠంలోని ద్విత్వాక్షర పదాలకు '◯' సున్నా చుట్టండి.**

**(ఆ) కింది పదాలలో ద్విత్వాక్షరానికి '◯' సున్నా చుట్టండి.**


అప్పడం దబ్బనం అమ్మకం కయ్యం కర్ర

అల్లిక సవ్వడి కస్సుబుస్సు

**(ఇ) కింది బొమ్మలు చూసి సరైన పదాన్ని జతపర్చండి.**


రబ్బరు


కప్ప


వెయ్యి



మర్రిచెట్టు


నిమ్మకాయ

**(ఈ) కింది పదాలలో గీతగీసిన అక్షరాల మధ్య తేడా గమనిస్తూ చదువండి.**

తిపలు - తిప్పలు పయ - పయ్య కవం - కవ్వం

మబు - మబ్బు అర - అర్ర దసి - దస్సి

రెమ - రెమ్మ కల - కల్ల

SCERT, TELANGANA

**(ఉ) కింది అక్షరాలను కలిపి చదువండి. వాటిని పదాలుగా రాయండి.**

1. గొ | ప్ప | లు → ______
2. ప | బ్బ | తి ______
3. న | మ్మ | కం ______
4. స | య్యా | ట ______
5. వి | స | న | క | ర్ర ______
6. ప | ల్లీ | లు ______
7. ము | వ్వ | లు ______
8. ధ | ను | స్సు ______

**(ఊ) కింది పదాలు చదువండి. ఆ పదాలలోని అక్షరాలను విడివిడిగా రాయండి.**

1. మెప్పు ☐ ☐
2. అబ్బురం ☐ ☐ ☐
3. కమ్మలు ☐ ☐ ☐
4. మల్లెపూవు ☐ ☐ ☐ ☐
5. తవ్వకం ☐ ☐ ☐ ☐

**(ఋ) 'పిలుపు' గేయం ఆధారంగా కింది పదాలను జతపరచి రాయండి.**

| | | |
|---|---|---|
| ఎల్లతావుల | యున్న ప్రజలను | ______ |
| వసతిలేని | పట్టుగొమ్మలు | ______ |
| పాడిపంటల | చల్లదనమే | ______ |
| అండలేకను | కులుకుసీమలు | ______ |
| పల్లెసీమలె | పల్లెకూలి | ______ |

SCERT, TELANGANA

**(ఋా) కింది గేయం చదువండి. ప్రశ్నలకు జవాబులను రాయండి.**

పల్లెటూళ్లు చల్లగుండగ
ఎల్లతావుల చల్లదనమే
కల్లకపటము లెరుగనట్టి
పల్లెలను కాపాడరమ్మోయ్

అన్నదాతగు రైతుబిడ్డకు
ఉన్న ఆపదలరసి నీవు
అన్ని విధముల సహకరింపగ
అన్నవై పరుగెత్తిరావోయ్

వస్త్రకారుడు నేతబిడ్డ
వసతిలేని పల్లెకూలి
మసలలేకను డస్సిపోయిన
గ్రామసీమకు తరలవోయ్

1. అన్నిచోట్ల చల్లదనం ఎప్పుడు ఉంటుంది?

2. పల్లెలకు ఏమి తెలియదు?

3. పై గేయంలో ఉన్న 'రైతుబిడ్డ'కు మరోపేరు ఏమిటి?

4. ఎవరెవరికి బతుకుదెరువు లేదు?

5. మనం వేటిని కాపాడుకోవాలి?

## III రాయడం

**(అ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లలో లోపించిన అక్షరాన్ని '☐' లో రాయండి.**



– చె ☐ లు



– డ ☐

SCERT, TELANGANA



– అ ☐



– చె ☐




– క ☐

**(ఆ) కింది బొమ్మలను చూడండి. పదాలు రాయండి.**



______________



______________



______________



______________



______________

SCERT , TELANGANA

**(ఇ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. ఒకప్పుడు పల్లెలు ఎలా ఉండేవి?

___

___

___

2. రైతుకు మనం ఎందుకు సహకరించాలి?

___

___

___

## IV సృజనాత్మకత

**(అ) రైతు 'అన్నదాత' అని గేయంలో తెలుసుకున్నారు కదా! రైతును అభినందిస్తూ గ్రీటింగ్ కార్డ్ తయారు చేసి తరగతిలో ప్రదర్శించండి.**

## V పదజాలం

**(అ) కింది పదాలతో సొంతవాక్యాలను రాయండి.**

1. సహకారం : ___
2. పాడిపంటలు : ___
3. దీక్ష : ___

**(ఆ) కింది పదాలకు అర్థాలు రాయండి.**

1. తావు = ___
2. డస్సిపోవడం = ___
3. అండ = ___
4. మ్రోడు = ___
5. వృద్ధి = ___

SCERT, TELANGANA

(ఇ) కింద ఇచ్చిన గేయంలోని పదాలు గజిబిజిగా ఉన్నాయి. వాటిని సరైన పదాలతో కలిపి అర్థవంతంగా చేయండి. ఖాళీలలో రాయండి.

| | |
|---|---|
| కల్ల | సీమలు |
| పాడి | కపటం |
| గ్రామ | లక్ష్మి |
| ధాన్య | పంటలు |

______________, ______________,

______________, ______________,

## VI భాషను గురించి తెలుసుకుందాం

(అ) కింది వాటిని పరిశీలించండి.

1. మహా + ఆనందం = మహానందం
2. దేవ + ఇంద్రుడు = దేవేంద్రుడు
3. రాముడు + అతడు = రాముడతడు
4. ఏమి + ఏమి = ఏమేమి
5. కూర + కాయలు = కూరగాయలు

పై ఉదాహరణల్లో రెండేసి పదాలు కలిసి ఒకే పదంగా ఏర్పడటం గమనించారు కదా! ఎడమవైపు ఉన్న రెండు వేరువేరు పదాలు కలిసి ఒకే పదంగా మారిన విషయాన్ని గుర్తించారు కదా! అలా మారిన పదాలు కుడివైపుకు ఉన్నాయి.

రెండు అర్థవంతమైన పదాలను ఒక్కటిగా కలిపి రాస్తే 'కలిపి రాయడం' అంటారు.

ఒక అర్థవంతమైన పదంలో ఉన్న రెండు పదాలను అర్థవంతంగా వేరుచేస్తే దానిని పదాలను 'విడదీయడం' అంటారు.

'విడదీయడం' ఉదాహరణ :

సోమన్న = సోమ + అన్న

ఒకానొక = ఒక + ఒక

సూర్యోదయం = సూర్య + ఉదయం

SCERT, TELANGANA

**(ఆ) కింది పదాలను కలిపి రాయండి.**

1. నీళ్ళు + అన్నీ = ______________

2. స్థలము + ఉండేది = ______________

3. మోదుగ + ఆకులు = ______________

**(ఇ) కింది పదాలను విడదీసి రాయండి.**

1. దూరమైనాం = __________ + __________

2. రాత్రంతా = __________ + __________

3. రెండింతలు = __________ + __________

## VII ప్రాజెక్టు పని

'ధాన్యలక్ష్మితో వెలిగె పల్లెలు' అని గేయంలో చదువుకున్నారు కదా! రైతులు ఏయే ధాన్యాలను పండిస్తారో వాటి చిత్రాలను సేకరించండి. వాటిని చార్ట్‌పై అతికించి, ఒక్కో ధాన్యం గురించి రెండు వాక్యాలు రాయండి. తరగతిలో ప్రదర్శించండి.

## నేనివి చేయగలనా?

| | |
|---|---|
| ◆ 'పిలుపు' గేయ భావాన్ని సొంతమాటల్లో చెప్పగలను. | అవును / కాదు |
| ◆ ద్విత్వాక్షరాలను గుర్తించగలను. ద్విత్వాక్షర పదాలను చదువగలను. | అవును / కాదు |
| ◆ పాఠ్యాంశం ఆధారంగా ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయగలను. | అవును / కాదు |
| ◆ రైతును అభినందిస్తూ గ్రీటింగ్ కార్డు తయారు చేయగలను. | అవును / కాదు |





భారతదేశ భవిష్యత్తు అంతా
గ్రామాలలోనే ఉంది.
- మహాత్మాగాంధీ

SCERT TELANGANA

# 7. మన హైదరాబాద్

**బొమ్మను చూడండి - ఆలోచించి చెప్పండి**



SCERT TELANGANA

**కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి** ?

1. పై చిత్రాలలో ఏమేమి కనిపిస్తున్నాయి?
2. అవి ఎక్కడ ఉన్నాయి?
3. హైదరాబాదులో చూడదగిన మరికొన్ని ప్రదేశాల పేర్లు చెప్పండి.
4. హైదరాబాదు ఏ రాష్ట్రానికి రాజధాని?

**విద్యార్థులకు సూచనలు**

★ ఉపాధ్యాయుడు పాఠం చదువుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి.

★ పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను పుస్తకం చివరన ఉన్న పదపట్టిక ద్వారా మరియు మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులనుగానీ అడిగి తెలుసుకోండి.

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర రాజధాని. ఇది భారతదేశంలో ఐదవ అతి పెద్ద మహా నగరం. దీనిని **1590** ప్రాంతంలో మహమ్మద్ కులీకుతుబ్‌షా నిర్మించాడు. హైదరాబాద్ నగరం మూసీనది ఒడ్డున ఉంది. హైదరాబాద్ నగరానికి మరో పేరు భాగ్యనగరం. ఇది ముత్యాల నగరం, సరస్సుల నగరం, ఉద్యానవనాల నగరం (బాగ్ నగర్) అని పలు రకాలుగా ప్రసిద్ధిపొందింది. దీనికి **400** సంవత్సరాల చరిత్ర ఉంది.

హైదరాబాద్‌లోని చార్మినార్, మక్కామసీదు, గోల్కొండ కోట, చౌమహల్లా ప్యాలెస్, ఫలక్‌నుమా ప్యాలెస్ వంటి ప్రాచీన కట్టడాలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయి. హైదరాబాద్ ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లింది. ఇక్కడి ప్రాచీన ఆలయాలైన జియాగూడ రంగనాథస్వామి ఆలయం, సీతారామ్ బాగ్ రామాలయం (హైదరాబాద్ గేట్), కర్మాన్ ఘాట్ ఆంజనేయస్వామి ఆలయం భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నవి.


హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలను కలుపుతున్న మార్గమైన 'ట్యాంక్‌బండ్' 'హుస్సేన్‌సాగర్' పై ఉంది. దీని మధ్యలో ఉన్న బుద్ధ విగ్రహం అందరినీ ఆకట్టుకుంటున్నది. దీనికి సమీపంలో పాలరాతితో కట్టిన బిర్లా మందిరం, బిర్లా ప్లానిటోరియం ఉన్నాయి. పురాతన వస్తువులతో కూడిన 'సాలార్‌జంగ్ మ్యూజియం' హైదరాబాద్ దర్శనీయస్థలాలలో ఒకటి. హైదరాబాద్‌లోని నెహ్రూ జంతు ప్రదర్శనశాల (జూలాజికల్ పార్క్) అరుదైన జంతు, పక్షి జాతులకు నిలయం.



హైదరాబాద్‌లోని అనేక ఆధునిక కట్టడాలు పర్యాటక ప్రదేశాలుగ రూపొందినవి. వాటిలో రామోజీ ఫిల్మ్‌సిటీ, శిల్పారామం, నూతన సచివాలయం, తెలంగాణ అమరవీరుల జ్యోతి, **125** అడుగుల అంబేద్కర్ విగ్రహం, దుర్గం చెరువు కేబుల్ వంతెన ముఖ్యమైనవి.







**1917** లో మీర్ ఉస్మాన్ అలీఖాన్ స్థాపించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం దేశంలోని ప్రధాన విశ్వవిద్యాలయాలలో ఒకటి.

భారతదేశంలోని అనేక ప్రాంతాల నుండి ప్రజలు హైదరాబాద్ వచ్చి స్థిరపడ్డారు. దానివల్ల హైదరాబాద్ అనేక సంస్కృతులకు నిలయంగా మారింది.

SCERT, TELANGANA




హైదరాబాద్ నోరూరించే రుచులకు కేంద్రం. ఇది పాక కళల సృజనాత్మక నగరంగా యునెస్కోచే గుర్తింపు పొందింది. భారత దేశంలో ఇలాంటి గుర్తింపు పొందిన ఏకైక నగరం హైదరాబాద్. ఇక్కడి బిర్యానీ, హలీమ్, కబాబ్, ఇరానీ చాయ్ రుచికి మారుపేరుగా నిలిచినవి.





హైదరాబాద్‌లోని పలు ఉద్యానవనాలు నిరంతరం పర్యాటకులతో కిటకిటలాడుతుంటాయి. వాటిలో సంజీవయ్య పార్క్, లుంబినిపార్క్, ఇందిరాపార్క్, ఎన్.టి.ఆర్ పార్క్, కె.బి.ఆర్ పార్క్, పబ్లిక్ గార్డెన్స్ ముఖ్యమైనవి. హైదరాబాద్ చుట్టుపక్కల అనంతగిరి కొండలు, యాదాద్రి వంటి పర్యాటక స్థలాలు, పుణ్యక్షేత్రాలు ఉన్నాయి.

హైదరాబాద్ ఒక విశ్వనగరం. పలు సంస్కృతులకు, భిన్న భాషలకు, ఆచారాలకు, సంప్రదాయాలకు ఇది నిలయం. ఇదొక గొప్ప ఆధ్యాత్మిక, విద్యాకేంద్రం. హైదరాబాద్ వైద్యానికి చిరునామా, ఉపాధికి కేంద్రం.

## భాషాసామర్థ్యాల సాధన

### I వివి, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం

**(అ) పర్యాటక ప్రదేశాల వల్ల లాభాలు ఏమిటి?**

**(ఆ) మీరు చూసిన లేదా మీకు తెలిసిన ఒక పర్యాటక ప్రదేశం గురించి మాట్లాడండి.**

**(ఇ) ధ్వని గుర్తింపు కృత్యాలు (క, గ, చ, జ, ట, డ, త, ద, న ఒత్తుల సంయుక్తాక్షరాల ధ్వనుల గుర్తింపు)**

1. కింది పదాన్ని పలకండి.

   గోల్కొండ

   పై పదంలో ఎన్ని అక్షరాలు ఉన్నాయి?

   ఒకటవ అక్షరం ఏది?

   రెండవ అక్షరం ఏది?

   మూడవ అక్షరం ఏది?

   ఒత్తు ఉన్న అక్షరాన్ని పలకండి.

   ఆ ఒత్తు అక్షరంలో ఎన్ని అక్షరాలు ఉన్నాయి?

   ఏ అక్షరానికి ఏ అక్షరం ఒత్తుగా వచ్చింది?

   రెండు అక్షరాలు ఒకటేనా? లేక వేర్వేరా?

   ఒక హల్లుకు వేరొక హల్లు ఒత్తుగా వస్తే ఆ అక్షరాన్ని 'సంయుక్తాక్షరం' అంటారు.

2. పైవిధంగానే కింది పదాలను పలికించండి. వాటి ధ్వనుల గురించి అడగండి, చెప్పించండి.

   పార్కు - యునెస్కో - మార్గం

   దుర్గం - మిర్చి - గర్జన - కష్టం

   భక్తులు - శబ్దం - రత్నం

3. ఆట ఆడుదాం

   ఇప్పుడు నేను (టీచరు) కొన్ని పదాలు చెబుతాను. ద్విత్వాక్షర పదాలు చెబితే 'కూర్చోండి'. సంయుక్తాక్షర పదాలు చెబితే 'నిలబడండి'.

   పెద్ద - ఇక్కడ - స్థలం - గొప్ప - మార్గం


   (ఈవిధంగా మరికొన్ని పదాలు చెప్పి పిల్లలతో ఆట ఆడించాలి)

SCERT, TELANGANA


## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**(అ) పాఠం చదువండి. పాఠంలో ఉన్న సంయుక్తాక్షర పదాలను గుర్తించి, రాయండి.**

**(ఆ) కింది బొమ్మలను చూడండి. వాటిని సరైన పదాలతో జతపరచండి.**



కుర్చీ



దర్జీ



పుస్తకం



రాట్నం



ఖడ్గం



డాక్టరు

SCERT, TELANGANA

**(ఇ) కింది అక్షరాలను కలిపి చదవండి. వాటిని పదాలుగా రాయండి.**

1. స | ర్క | సు – ______
2. మా | ర్గ | ము – ______
3. చ | ర్చ | లు – ______
4. ఆ | ర్జ | న – ______
5. అ | క్టో | బ | రు – ______
6. కా | ర్డు – ______
7. డా | ల్డా – ______
8. హ | స్తం – ______
9. మ | ర్ద | నం – ______
10. పు | ట్నా | లు – ______

**(ఈ) కింది పదాలు చదవండి. ఆ పదాలలోని అక్షరాలను విడివిడిగా రాయండి.**

1. చిట్కా – ☐ ☐
2. ఫాల్గుణం – ☐ ☐ ☐
3. చర్చలు – ☐ ☐ ☐
4. అర్జునుడు – ☐ ☐ ☐ ☐
5. డాక్టరు – ☐ ☐ ☐
6. బోర్డు – ☐ ☐
7. దుస్తులు – ☐ ☐ ☐
8. సర్దడం – ☐ ☐ ☐ ☐
9. పట్నము – ☐ ☐ ☐
10. కట్నము – ☐ ☐ ☐

SCERT, TELANGANA

**(ఉ) పాఠం చదువండి. కింది ఖాళీలను సరైన జవాబుతో పూరించండి.**

1. జంట నగరాలను కలుపుతున్న మార్గం ____________
   (హైదరాబాద్ గేట్ / ట్యాంక్‌బండ్)
2. హైదరాబాదు నగర నిర్మాత ____________
   (మహమ్మద్ కులీ కుతుబ్‌షా / మీర్ ఉస్మాన్ అలీఖాన్)
3. హైదరాబాద్ నగరం ____________ నది ఒడ్డున ఉన్నది.
   (హుస్సేన్ సాగర్ / మూసీ)
4. సంజీవయ్య పార్క్ ఒక ____________
   (విద్యాకేంద్రం / ఉద్యానవనం)

## III రాయడం

**(అ) కింది వాక్యాలలో గీతగీసిన పదం తప్పుగా ఉన్నది. ఆ పదాన్ని సరిచేసి వాక్యాన్ని తిరిగి రాయండి.**

1. పెద్దలకు <u>నమసారం</u> చేయాలి.
   ____________
2. మంచి <u>మారం</u>లో నడవాలి.
   ____________
3. <u>మిరి</u> తింటే కారంగా ఉంటుంది.
   ____________
4. <u>కరూజ</u> పండు తీయగా ఉన్నది.
   ____________
5. హైదరాబాదులో <u>హైకోరు</u> ఉంది.
   ____________
6. ప్రతి పౌరుడు <u>దేశభకి</u> కలిగి ఉండాలి.
   ____________
7. నేను తప్పు చేయనని అమ్మకు <u>వాగానం</u> చేశాను.
   ____________

SCERT, TELANGANA

8. రోజూ <u>స్నానం</u> చేయాలి.

(ఆ) కింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో జవాబులు రాయండి.

1. హైదరాబాదులో చూడదగిన ప్రదేశాలు ఏవి?

2. హైదరాబాదు పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే వంటకాలు ఏవి?

## IV సృజనాత్మకత

(అ) హైదరాబాదులో చూడదగిన ప్రదేశాల గురించి మీ మిత్రునికి / మిత్రురాలికి ఒక 'లేఖ' రాయండి.

## V పదజాలం

(అ) కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు సరైన అర్థాన్ని తెల్పండి.

1. వరంగల్ <u>దర్శనీయ</u> స్థలం ( )
ఎ) వినదగిన బి) చూడదగిన సి) పిలువదగిన డి) మాట్లాడదగిన

2. మా ఇంటికి <u>సమీపం</u> లోనే మా బడి ఉన్నది. ( )
ఎ) పైన బి) కింద సి) దగ్గర డి) దూరం


(ఆ) కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.

1. నిరంతరం :

2. ఏకైక :

SCERT, TELANGANA

(ఇ) హైదరాబాదులోని ప్రాచీన కట్టడాలు, ప్రాచీన ఆలయాల పేర్లను '◯' (వృత్తాలలో) లో రాయండి.




(ఈ) కింది గళ్ళలో ఉన్న సంయుక్తాక్షర పదాలను గుర్తించి రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| కా | ర్తీ | క | మా | సం |
| క | ఇ | ష్టం | ర్జా | బ |
| ర | చ్చో | ఫ | లం | రం |
| కా | ట | మా | ట | ఖ |
| య | ర్కి | ర్గం | పా | ర్చు |

SCERT, TELANGANA

## VI భాషను గురించి తెలుసుకుందాం

(అ) కింది వాక్యాలను చదువండి.

1. రమ, ఉమ పూలమాలలు కడుతున్నారు.
2. రాజు, రవి, రహీం, పీటర్ కలిసి కబడ్డీ ఆడుతున్నారు.
3. పిల్లి ఎలుకను వెంబడించింది.
4. పులిని చూసి జింక పరుగెత్తింది.
5. చెట్టు మీద కోతులు దుంకుతున్నాయి.

పై వాక్యాలలో రమ, ఉమ అనేవి ఆడవారిని తెలిపే పదాలు. ఇలా స్త్రీలను గురించి తెలిపే పదాలను 'స్త్రీలింగాలు' అంటారు.

రాజు, రవి, రహీం, పీటర్ అనేవి మగవారిని తెలిపే పదాలు. ఇలా మగవారిని గురించి తెలిపే పదాలను 'పుంలింగాలు' అంటారు.

ఇక పిల్లి, ఎలుక, పులి, జింక, కోతులు, చెట్టు అనేవి మగవారినికానీ, ఆడవారినికానీ తెలుపవు. ఇలాంటి పదాలను 'నపుంసక లింగాలు' అంటారు.

కింది పదాలలో స్త్రీలింగ, పుంలింగ, నపుంసకలింగ పదాలను గుర్తించి పట్టికలో రాయండి.

సరళ, అమల, పావురం, నాయనమ్మ, రమణ, చీమ, డేనియల్, కమల్, ఏనుగు, అక్క, నాన్న, బొమ్మ

| స్త్రీలింగం | పుంలింగం | నపుంసక లింగం |
| --- | --- | --- |
| | | |

లింగ భేదాలను అనుసరించి క్రియాపదాలు ఎలా రాయాలో తెలిసింది కదా!

ఇప్పుడు కింది వాక్యాలు చదువండి.

రాణి బజారుకు వెళ్ళింది.
రాణి, వాణి బజారుకు వెళ్ళారు.
రాము కూరగాయలు తెచ్చాడు.
రాము, శ్యాము కూరగాయలు తెచ్చారు.
తోటలోకి కోతి వచ్చింది.
తోటలోకి కోతులు వచ్చాయి.

పై వాక్యాలలో వెళ్ళింది, తెచ్చాడు, వచ్చింది, వెళ్ళారు, తెచ్చారు, వచ్చాయి అనే క్రియలు ఉన్నాయి. ఇవి ఆయా లింగాలను బట్టి ఏకవచన, బహువచన రూపాలను అనుసరించి మారుతుంటాయి.

SCERT, TELANGANA

ఉదా: రజని అన్నం తిన్నది.

రజని ఏకవచనం - తిన్నది క్రియ.

రజని, సీత అన్నం తిన్నారు.

రజని, సీత బహువచనం - తిన్నారు క్రియ

## VII ప్రాజెక్టు పని

ఈ పాఠంలో హైదరాబాదు నగరం గురించి తెలుసుకున్నారు కదా! అలాగే మనదేశం/రాష్ట్రంలో పేరు పొందిన ఏదైనా ఒక నగరంలో చూడదగిన ప్రదేశాల పేర్లు కింది పట్టిక రూపంలో రాసి, ప్రదర్శించండి.

| నగరం పేరు | చూడదగిన ప్రదేశాలు |
|---|---|
| | |

## నేనివి చేయగలనా?

- పర్యాటక ప్రదేశం గురించి సొంత మాటల్లో చెప్పగలను. అవును / కాదు
- పాఠం ఆధారంగా ఖాళీలను పూరించగలను. అవును / కాదు
- హైదరాబాదు నగరం గురించి సొంతమాటల్లో రాయగలను. అవును / కాదు
- మిత్రునికి/మిత్రురాలికి లేఖ రాయగలను. అవును / కాదు




చారిత్రాత్మక నగరాలు, మనచరిత్ర,
సంస్కృతి, కళావైభవాలకు నిలయాలు.
వాటి సందర్శనం విజ్ఞానదాయకం.

SCERT, TELANGANA

# 8. తీర్పు

**బొమ్మను చూడండి - ఆలోచించి చెప్పండి**



**కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి ?**

1. పై చిత్రంలో ఎవరెవరు ఉన్నారు?
2. పై సన్నివేశం దేనికి సంబంధించినదై ఉండవచ్చు?
3. మనకు ఏదైనా అన్యాయం జరిగితే న్యాయం కోసం ఎవరెవరి వద్దకు వెళ్తాం?

**విద్యార్థులకు సూచనలు**

★ ఉపాధ్యాయుడు/ఉపాధ్యాయురాలు పాఠం చదువుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి.

★ పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయునిగానీ అడిగి తెలుసుకోండి.


SCERT, TELANGANA

భీమారం అనే గ్రామంలో శాంతమ్మ, కమలమ్మ అనే ఇద్దరు పక్కపక్కన నివసిస్తూండేవారు. శాంతమ్మకు రెండు బర్రెలు (గేదెలు) ఉన్నాయి. నెయ్యి వ్యాపారం చేస్తుండేది. కమలమ్మకు ఎనిమిది పాడి గేదెలున్నాయి. పాలు అమ్ముతూ ఉండేది.

ఒకరోజు కమలమ్మ శాంతమ్మ దగ్గర కిలో నెయ్యి అప్పు తీసుకుంది. ఎన్నాళ్ళైనా తిరిగి ఇవ్వలేదు. కమలమ్మ గయ్యాళిగంప.

శాంతమ్మ ఎలాగో ధైర్యం చేసింది. "కమలక్కా! నాకివ్వాల్సిన నెయ్యి ఇస్తావా? మా ఇంటికి చుట్టాలు వచ్చారు" అని మర్యాదగా అడిగింది.

కమలమ్మ పెద్దగా అరుస్తూ "నేను నీదగ్గర నెయ్యి అప్పుగా తీసుకున్నానా? ఎనిమిది గేదెల పాడి ఉన్న నాకు, ముష్టి రెండు గేదెల పాడి ఉన్న నీవు నెయ్యి అప్పు ఇచ్చావా? ఎవరైనా వింటే నవ్వుతారు. నోరు మూసుకుని పో!" అని విరుచుకు పడింది.



ఆమెతో పోట్లాడే శక్తిలేక శాంతమ్మ మాట్లాడకుండా తిరిగి వచ్చింది. మర్యాద రామన్న దగ్గరకు వెళ్ళి కమలమ్మపై ఫిర్యాదు చేసింది.

మర్యాద రామన్న కమలమ్మను న్యాయ సభకు పిలిపించాడు.

"అయ్యా! ఇదేనా మీ ధర్మం, రెండు బర్రెలున్న శాంతమ్మ మాటలు నమ్మి ఎనిమిది బర్రెల పాడి ఉన్న నన్ను న్యాయ సభకు పిలిపిస్తారా? శాంతమ్మ దగ్గర కిలో నెయ్యి తీసుకోవలసిన ఖర్మ నాకు పట్టలేదు" అని దబాయించింది.

మర్నాడు శాంతమ్మ, కమలమ్మలను తిరిగి పిలిపించాడు. న్యాయస్థానానికి ముందు

భాగాన బురద ఉండేటట్లు చేయించాడు. శాంతమ్మ, కమలమ్మ బురదలో నడిచి న్యాయసభలోకి వచ్చారు.

ఇద్దరి కాళ్ళకు బాగా బురద అంటింది. కాళ్ళు కడుక్కోవడానికి మర్యాద రామన్న వారిద్దరికీ చెరొక చెంబుతో నీళ్ళు ఇప్పించాడు. కాళ్ళు కడుక్కోమన్నాడు. శాంతమ్మ చెంబులోని సగం నీళ్ళతోనే కాళ్ళు శుభ్రంగా కడుక్కుంది.


కమలమ్మకు రెండు చెంబుల నీళ్ళు ఇచ్చినా బురద పూర్తిగా పోలేదు.

అది చూసిన రామన్న కమలమ్మతో "ఏవమ్మా! రెండు చెంబుల నీళ్ళిచ్చినా నీ కాళ్ళ బురద వదిలించుకోలేక పోయావు. శాంతమ్మ సగం చెంబు నీళ్ళతోనే కాళ్ళు శుభ్రంగా కడుక్కుంది. సగం నీళ్ళు మిగిల్చింది.

దీన్నిబట్టి నీవెంతటి దుబారా మనిషివో తెలుస్తోంది. ఎనిమిది బర్రెల పాడి ఉన్న నీవు రెండు బర్రెల పాడి ఉన్న శాంతమ్మ దగ్గర కిలో నెయ్యి అప్పు తీసుకున్న మాట నిజమే! కాబట్టి నువ్వు వెంటనే నెయ్యి తిరిగి ఇచ్చేయి. లేకపోతే నీకు శిక్ష పడుతుంద"ని తీర్పు చెప్పాడు.

కమలమ్మ మారుమాట చెప్పక తప్పు ఒప్పుకుంది. శాంతమ్మకు నెయ్యి ఇచ్చివేసింది. ఒక మనిషి ప్రవర్తన తెలుసుకోవడానికి, నిజం రాబట్టడానికి రామన్న చూపిన సమయస్ఫూర్తికి సభలోనివారు ఆశ్చర్యపోయారు.

(మర్యాద రామన్న కథల నుండి)



SCERT, TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I విని, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం

**(అ) మనం ఇరుగు పొరుగు వారితో ఎలా ఉండాలి?**

**(ఆ) దుబారా చేయడం అంటే ఏమిటి? వేటిని దుబారా చేయకూడదు?**

**(ఇ) ధ్వని గుర్తింపు కృత్యాలు (ప, బ, మ, య, ర, ల, వ, శ, స ఒత్తులతో కూడిన సంయుక్తాక్షర ధ్వనులను గుర్తింపు చేయుట)**

1. కింది పదాన్ని పలకండి.

   మర్యాద

   ఆ పదంలో ఎన్ని అక్షరాలు ఉన్నాయి?

   ఒకటవ అక్షరం ఏది?

   రెండవ అక్షరం ఏది?

   మూడవ అక్షరం ఏది?

   ఒత్తు ఉన్న అక్షరం ఏమిటి?

   ఒత్తు అక్షరంలో ఎన్ని అక్షరాలు ఉన్నాయి? అవి ఏవి?

   ఏ అక్షరానికి ఏ అక్షరం ఒత్తుగా వచ్చింది?

   ఆ ఒత్తు అక్షరాన్ని ఎలా పలకాలి?

   ఇలా ఒక హల్లు కింద వేరే హల్లు ఒత్తుగా రావడాన్ని ఏమంటారు?

2. పైవిధంగానే కింది పదాలను పలికించండి. వాటి ధ్వనులను గురించి అడుగండి.

   తీర్పు – ధర్మం – ఫిర్యాదు – గ్రామం

   పొట్లం – గర్వం – ఆదర్శం – ఉత్సవం

   అక్బర్

3. ఆట ఆడుదాం

   ఇప్పుడు నేను (టీచరు) కొన్ని పదాలు చెబుతాను. వాటిలో ద్విత్వాక్షర పదాలు చెబితే ఒకసారి చప్పట్లు కొట్టండి. సంయుక్తాక్షర పదాలు చెబితే రెండుసార్లు చప్పట్లు కొట్టండి.

   శాంతమ్మ – నెయ్యి – వ్యాపారం – ధైర్యం

   కమలమ్మ – ఖర్మ – దగ్గర – ప్రవర్తన

   ఈవిధంగా మరికొన్ని పదాలు చెప్పి పిల్లలతో ఆట ఆడించాలి.



SCERT TELANGANA

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం


**(అ) పాఠం చదువండి. పాఠంలో ఉన్న సంయుక్తాక్షర పదాలను గుర్తించి రాయండి.**

______ ______ ______ ______ ______

______ ______ ______ ______ ______

______ ______ ______ ______ ______

**(ఆ) కింది బొమ్మలను చూడండి. వాటిని సరైన పదాలతో జతపరచండి.**




బాక్సింగ్



శిల్పం




మెట్లు



పర్వతం



చక్రం



సముద్రం

SCERT, TELANGANA

**(ఇ) కింది అక్షరాలను కలిపి చదువండి. వాటిని పదాలుగా రాయండి.**

1. ఓ | ర్పు → ______
2. ద | ర్బా | రు → ______
3. జ | న్మిం | చ | డం → ______
4. మూ | ల్యం → ______

5. ప్ర | జ | లు

6. వి | ప్ల | వం

7. ప | క్వం

8. ద | ర్శ | నం

9. ఉ | త్స | వం

10. ప | ర్సు

**(ఈ) కింది పదాలు చదువండి. ఆ పదాలలోని అక్షరాలను విడివిడిగా రాయండి.**

1. దర్పణం
2. షర్బతు
3. ధర్మం
4. ముత్యం
5. చక్రం
6. ఇడ్లీ
7. గర్వం
8. ఆదర్శం
9. నర్సు
10. చికిత్స

SCERT, TELANGANA

**(ఉ) పాఠం చదువండి. కింది వాటిలో తప్పు (✗), ఒప్పు (✓) లను గుర్తించండి.**

1. కమలమ్మ శాంతగుణం కలది. ( )
2. మర్యాద రామన్న సమయస్ఫూర్తి చూపాడు. ( )
3. శాంతమ్మ గయ్యాళిగంప. ( )
4. కమలమ్మ శాంతమ్మపై ఫిర్యాదు చేసింది. ( )
5. శాంతమ్మకు రెండు పాడిగేదెలు ఉన్నాయి. ( )

**III** **రాయడం**

**(అ) కింది వాక్యాలలో గీతగీసిన పదాలు తప్పుగా ఉన్నాయి. వాటిని సరైన సంయుక్తాక్షరాలతో సరిచేసి వాక్యాలను తిరిగి రాయండి.**

1. రామన్న సరైన తీరు ఇచ్చాడు.

2. ఆరోగమే మహాభాగ్యము.

3. పుస్తకం అలారా లో ఉంది.

4. తెనాలి రామలింగడు రాజదరార్ లోకి ప్రవేశించాడు.

5. అందరూ కమశిక్షణ పాటించాలి.

6. మా ఇంటి ముందర రెండు పెద్ద చెటు ఉన్నాయి.

7. ఎంతటివారికైనా గరం పనికిరాదు.

8. గాంధీ ఆదర పురుషుడు.

**(ఆ) కింది ప్రశ్నలకు 1, 2 వాక్యాల్లో జవాబులు రాయండి.**

1. కమలమ్మ, శాంతమ్మ స్వభావాలు తెలుపండి.

SCERT, TELANGANA

2. శాంతమ్మ కమలమ్మపై ఎందుకు ఫిర్యాదు చేసింది?

3. కమలమ్మ దుబారా మనిషి అని మర్యాద రామన్న ఎలా తెలుసుకున్నాడు?

## IV సృజనాత్మకత

**(అ) నీటిని వృథా చేయకూడదని తెలుపుతూ ఒక 'పోస్టర్' తయారు చేయండి.**

## V పదజాలం


**(అ) కింది వాక్యాలను చదువండి. గీతగీసిన పదాలకు అర్థాలు తెలుపండి.**

1. పిల్లలందరు మంచి ప్రవర్తన కలిగి ఉండాలి.
2. దుబారా ఖర్చులు చేయకూడదు.
3. సమయస్ఫూర్తి తో వ్యవహరించాలి.

**(ఆ) కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.**

1. ఇరుగు పొరుగు :
2. వాయిదా :

**(ఇ) పాఠంలో న్యాయసభకు సంబంధం కలిగిఉన్న పదాలు ఉన్నాయి. వాటిని రాయండి.**




SCERT, TELANGANA

(ఈ) కింది పదాల వరుసలో సరైన సంయుక్తాక్షర పదాలను గుర్తించి '◯' చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| 1. | పుష్నము | పుష్షము | పుప్పము | పుష్పము |
| 2. | జమ్న | జన్మ | జమ్య | జన్న |
| 3. | అభయాసం | అబ్భాసం | అభ్యాసం | ఆయ్యాసం |
| 4. | మిత్రుడు | మిర్తుడు | మిత్తుడు | మిర్రుడు |
| 5. | గుల్లగూబ | గుడ్లగూబ | గుడ్డుగూబ | గుడగుబ |
| 6. | పరవతం | ప్రవతం | పర్వతం | ప్రరతం |
| 7. | దరశనం | ద్రశనం | దశ్శరనం | దర్శనం |
| 8. | సంవత్సరం | సంత్సవరం | సంవస్థరం | సంతరం |

## VI భాషను గురించి తెలుసుకుందాం

(అ) కింది పదాలలో స్త్రీలింగ, పుంలింగ, నపుంసక లింగపదాలను గుర్తించి, కింది పట్టికలో రాయండి.

| | | |
|---|---|---|
| లలిత | చిలుక | గంప |
| అల్లుడు | వెండి | అన్న |
| కిశోర్ | అక్క | వదినె |
| శాంతమ్మ | కోడలు | చెట్టు |
| కుందేలు | భీముడు | బీర్బల్ |

| స్త్రీలింగం | పుంలింగం | నపుంసక లింగం |
|---|---|---|
| | | |

SCERT, TELANGANA

**(ఆ) కింది వాక్యాలలో లింగాన్ని బట్టి సరైన క్రియాపదాలు రాయండి.**

1. శ్రావణి పాఠం చదివింది.

   గోపి పాఠం ______________

2. ఆమె ఇంటికి వచ్చింది.

   అతడు ఇంటికి ______________

3. శామ్యూల్ సినిమా చూశాడు.

   మేరి సినిమా ______________

4. రాణి, రజిత పరుగెత్తారు.

   జింక, పిల్లి ______________

5. దప్పు కింద పడింది.

   రాజు కింద ______________

## VII ప్రాజెక్టు పని

ఆహార పదార్థాల వృథా (దుబారా) ఎలా జరుగుతున్నది? దానిని నివారించడానికి ఏం చేయాలి? అనే విషయాలను మీ మిత్రులతో చర్చించండి. ఆ అంశాలను చార్టుపై రాసి తరగతిలో ప్రదర్శించండి. చదివి వినిపించండి.

## నేనివి చేయగలనా?

| | |
|---|---|
| ◆ వేటిని దుబారా చేయకూడదో మాట్లాడగలను. | అవును / కాదు |
| ◆ పాఠం చదివి, ఇచ్చిన వాక్యాల్లో తప్పొప్పులు గుర్తించగలను. | అవును / కాదు |
| ◆ ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు సొంతమాటల్లో రాయగలను. | అవును / కాదు |
| ◆ పోస్టరు తయారు చేయగలను. | అవును / కాదు |




**"ఇతరులకు సహాయపడడం, అబద్ధాలు ఆడకుండడం, ధర్మాన్ని పాటించడం మనిషి కర్తవ్యం" – మహాత్మా గాంధీ**

SCERT, TELANGANA

# 9. తెలంగాణ వస్త్ర పరిశ్రమ

**బొమ్మను చూడండి - ఆలోచించి చెప్పండి**






**కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి ?**

1. పై బొమ్మలలో ఏమేమి కనిపిస్తున్నాయి?
2. కొయ్యబొమ్మలను ఎలా తయారుచేస్తారు?
3. చేతితో తయారుచేసే మరికొన్నింటిని చెప్పండి.

**విద్యార్థులకు సూచనలు**

★ ఉపాధ్యాయుడు పాఠం చదువుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి.

★ పాఠం చదువండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులనుగానీ అడిగి తెలుసుకోండి.

తెలంగాణ కళలకు కాణాచి. ఇక్కడి చేనేత, హస్తకళలు ప్రపంచ ఖ్యాతిని పొందాయి. నిర్మల్ ప్రాంతం కొయ్యబొమ్మలకు, వర్ణచిత్రాలకు ప్రసిద్ధి. కరీంనగర్ వెండి నగిషీ ఫిలిగ్రీ కళకు పెట్టింది పేరు. ఇత్తడి లోహపు వస్తుకళకు పెంబర్తి గ్రామం, నకాషీ చిత్రకళకు చేర్యాల గ్రామం, లక్కగాజుల తయారీకి హైదరాబాదు నగరం ప్రసిద్ధి చెందాయి.

చేనేత వస్త్ర ప్రపంచంలో తెలంగాణ వస్త్ర పరిశ్రమకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. గద్వాల, నారాయణపేట, పోచంపల్లి, మహదేవ్‌పూర్, సిద్దిపేట, సిరిసిల్ల మొదలైన ప్రాంతాలు చేనేత వస్త్ర ఉత్పత్తి కేంద్రాలుగా విరాజిల్లుతున్నాయి. ఇక్కడి నేత కార్మికులు కళాత్మకంగా, సృజనాత్మకంగా, ఆకర్షణీయంగా వస్త్రాలను నేయడంలో గొప్పపేరు సంపాదించారు. అగ్గిపెట్టెలో పట్టే విధంగా, దబ్బనంలో దూరేటట్టుగా చీరలను నేసిన ఘన చరిత్ర తెలంగాణ చేనేత కార్మికులకు ఉంది.



తిరుమలలో జరిగే బ్రహ్మోత్సవాలలో శ్రీవేంకటేశ్వరస్వామికి కట్టే జోడుపంచెలు ఎక్కడివో తెలుసా! వాటిని మన గద్వాలలోనే నేస్తారు. ఈ జోడు పంచెల తయారీ వెనుక సుమారు నాలుగు వందల ఏండ్ల చరిత్ర ఉంది. ఈ పంచెలను నేసే నేతన్నలు దీక్షను చేపట్టి, నియమ నిబంధనలు పాటిస్తూ, నిష్ఠగా ఉంటారు. ఒక్కపొద్దు (ఉపవాసం) ఉంటూ జోడు పంచెలను నేస్తారు. స్వామికి సమర్పిస్తారు. ఇది తెలంగాణకు గర్వకారణం.



గద్వాలలో తయారయ్యే సీకో, పట్టుచీరలు, అదేవిధంగా నారాయణపేట కాటన్, పట్టు చీరలు ఎంతో ప్రసిద్ధి చెందినవి.



పోచంపల్లి ఇక్కత్ చీరలకు ప్రసిద్ధి. ఈ ప్రాంతంలో పట్టు దారంతో చేతి రుమాళ్లను తయారుచేస్తారు. వాటిని 'తెలియా రుమాళ్ళు' అంటారు. హైదరాబాదుకు వచ్చిన అరబ్బులు వీటిని ఎంతో ఇష్టపడి కొనుగోలు చేస్తారు.



సిల్క్, కాటన్ వస్త్రాలకు ప్రసిద్ధి చెందిన మరొక ప్రాంతం సిరిసిల్ల. ఇక్కడ మగ్గం మీద నేసే చీరలకు మంచి గుర్తింపు లభించింది.

నెత్తిన చల్లకుండ, చేతిలో గురిగి, కాళ్ళకు గజ్జెలతో సంప్రదాయంగా కన్పించే గొల్లభామ చిత్రాలతో కూడిన సిద్దిపేట గొల్లభామ చీరలు చాలా బాగుంటాయి. ఈ గొల్లభామ చీరలకు యునెస్కో గుర్తింపు లభించింది.



భూపాల్‌పల్లి జిల్లాలోని మహదేవ్‌పూర్, పరిసర ప్రాంతాలలో పట్టుకాయల నుండి దారం తీసి 'టస్సర్' వస్త్రాన్ని తయారుచేస్తారు.

కంటికి ఇంపైన రంగు రంగుల చేనేత వస్త్రాలు మన సాంస్కృతిక జీవనానికి, కళాత్మక సంపదకు ప్రతీకలు. వస్త్ర ప్రపంచంలో ఎప్పటికప్పుడు తనదైన ప్రత్యేకతను నిలుపుకుంటూ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ఖ్యాతి గడిస్తూ, ప్రజల ఆదరణకు నోచుకుంటున్న తెలంగాణ వస్త్ర పరిశ్రమ దేశానికే గర్వకారణం.

SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I విని, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం

**(అ) కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి.**

1. తెలంగాణా వస్త్ర పరిశ్రమను గురించి చర్చించండి.
2. మీకు తెలిసిన తెలంగాణ కళల గురించి చెప్పండి.

**(ఆ) ధ్వని గుర్తింపు కృత్యాలు**

1. పాఠం చదివి ద్విత్వాక్షరాల కింద గీతగీయండి.

★ ఆట ఆడుదాం

2. కింది పదాలు చదువండి. ద్విత్వాక్షర పదాలు చదివినపుడు మౌనంగా ఉండండి. సంయుక్తాక్షర పదాలు చదివినప్పుడు చప్పట్లు కొట్టాలి.

| | | | |
|---|---|---|---|
| (i) | హస్తకళలు | (ii) | ఇత్తడి |
| (iii) | పోచంపల్లి | (iv) | చేర్యాల |
| (v) | సిద్ధిపేట | (vi) | కార్మికులు |
| (vii) | సిబ్బంది | (viii) | గజ్జెలు |
| (ix) | ఖ్యాతి | (x) | గర్వకారణం |

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**(అ) కింది వాటిని చదువండి. జతపరచి, ఖాళీలలో రాయండి.**

| | | |
|---|---|---|
| 1. వేంకటేశ్వరస్వామి జోడుపంచెలు | పోచంపల్లి | ________ |
| 2. "టస్సర్" | గద్వాల | ________ |
| 3. తెలియా రుమాళ్ళు | మహదేవ్‌పూర్ | ________ |
| 4. ఇత్తడి లోహపు వస్తువులు | సిద్ధిపేట | ________ |
| 5. గొల్లభామ చీరలు | పెంబర్తి గ్రామం | ________ |

SCERT, TELANGANA

**(ఆ) కింది అక్షరాలను కలిపి చదవండి. వాటిని పదాలుగా రాయండి.**

1. ప | ట్టు | దా | రం → ______
2. ప్ర | తీ | క → ______
3. సం | ప్ర | దా | యం → ______
4. వ | స్త్రం → ______
5. ప్ర | త్యే | కం → ______
6. ఖ్యా | తి → ______
7. అ | ర | బ్బు | లు → ______
8. గొ | ల్ల | భా | మ → ______
9. సం | స్థ → ______
10. మ | గ్గం → ______

**(ఇ) కింది పదాలను చదవండి. ఆ పదాలలోని అక్షరాలను విడివిడిగా రాయండి.**

1. గద్వాల → ☐ ☐
2. చరిత్ర → ☐ ☐ ☐
3. యునెస్కో → ☐ ☐ ☐
4. సంస్కృతి → ☐ ☐ ☐ ☐
5. అగ్గిపెట్టె → ☐ ☐ ☐
6. నిష్ఠ → ☐ ☐
7. ఉత్పత్తి → ☐ ☐ ☐
8. టస్సర్ → ☐ ☐ ☐ ☐
9. ప్రపంచం → ☐ ☐ ☐
10. అంతర్జాతీయం → ☐ ☐ ☐

SCERT, TELANGANA

**(ఈ) కింది పేరాను చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

భూపాల్‌పల్లి జిల్లాలోని మహదేవ్‌పూర్ మరియు పరిసర ప్రాంతాలలో పట్టుకాయల నుండి దారం తీసి 'టస్సర్' వస్త్రాన్ని తయారుచేస్తారు. పూర్వకాలం నుండి 100 కుటుంబాల వరకు ఈ పట్టువస్త్రాలను తయారుచేయడంలో నిమగ్నమై జీవనం సాగిస్తున్నారు. తేలికగా ఉండి హాయిగా ఉండే 'టస్సర్' పట్టుకు జనాదరణ కూడా ఎక్కువే.

1. మహదేవ్‌పూర్ ఏ జిల్లాలో ఉన్నది?

2. 'టస్సర్' వస్త్రాన్ని ఏవిధంగా తయారుచేస్తారు?

3. పూర్వకాలం నుండి ఎన్ని కుటుంబాలు పట్టువస్త్రాలు తయారుచేస్తున్నాయి?

4. ఏ పట్టుకు జనాదరణ ఎక్కువ?

5. టస్సర్ పట్టువస్త్రాలు ఏవిధంగా ఉంటాయి?

## III రాయడం

**(అ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. శ్రీ వేంకటేశ్వరస్వామికి కట్టే జోడు పంచెలను ఏవిధంగా నేస్తారు?

2. పోచంపల్లి చీరల ప్రత్యేకతలను మీమాటల్లో రాయండి.

3. గొల్లభామ చీరల గురించి రాయండి.

4. సిరిసిల్ల చీరల గురించి రాయండి.

SCERT TELANGANA

5. "తెలంగాణ వస్త్ర పరిశ్రమ దేశానికే గర్వకారణం" ఏవిధంగానో మీమాటల్లో వివరించండి.

______________________________

______________________________

______________________________

## IV సృజనాత్మకత

**(అ) మీకు తెలిసిన ఒక చేనేత పరిశ్రమను గురించి తెలియజేస్తూ మీ మిత్రునికి లేఖ రాయండి.**

**(లేదా)**

**చేనేత వస్త్రాల ప్రదర్శనను తెలియజేసే 'పోస్టర్' తయారుచేయండి.**

## V పదజాలం

**(అ) కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.**

1. ఖ్యాతి : ______________________
2. ఆదరణ : ______________________
3. ఉత్సవం : ______________________
4. గర్వకారణం : ______________________

**(ఆ) కింది వాక్యాలలో గీతగీసిన పదానికి అర్థం రాయండి.**

1. సునీతకు చేనేత <u>వస్త్రాలంటే</u> చాలా ఇష్టం.

జ. ______________________

2. ప్రకాశ్ <u>ప్రసిద్ధి</u> పొందిన కంపెనీలో పని చేస్తున్నాడు.

జ. ______________________

3. పోచంపల్లి ఇక్కత్ చీరలను <u>మగ్గం</u> మీద నేస్తారు.

జ. ______________________

SCERT TELANGANA

(ఇ) కింది పదాలకు వచనాలు మార్చండి.

| ఏకవచనం | బహువచనం |
|---|---|
| 1. జిల్లా | 1. ______ |
| 2. ______ | 2. రంగులు |
| 3. చీర | 3. ______ |
| 4. ______ | 4. నేతన్నలు |

(ఈ) భాషాక్రీడ

పట్టికలోని అక్షరాలతో పదాలు రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| సి | రి | సి | ల్ల | లు |
| చే | నే | త | ల్లి | ళ |
| పం | ట్టు | ప | రు | క |
| చె | చం | మ | మా | ప్త |
| పో | గ్గం | కా | ళ్ళ | హ |

______ ______

______ ______

______ ______

______ ______

______ ______

## VI భాషను గురించి తెలుసుకుందాం

(అ) కింది వాక్యాలను చదువండి.

1. హర్ష పుస్తకం చదివాడు.
2. సరళ వంట చేసింది.
3. శోభ కాటన్ చీరలు నేసింది.

పైన చదివిన వాక్యాలను ప్రశ్నార్థక వాక్యాల్లో చదువండి.

SCERT, TELANGANA

1. పుస్తకం చదివింది ఎవరు?

2. వంట చేసింది ఎవరు?

3. కాటన్ చీరలు నేసింది ఎవరు?

పై ప్రశ్నలలో ఎవరు అనే ప్రశ్నకు సమాధానంగా వచ్చే వాటిని "కర్త" అంటారు.

ఇప్పుడు మరో రకమైన ప్రశ్నలు చూద్దాం.

1. హర్ష ఏమి చదివాడు?

2. సరళ ఏమి చేసింది?

3. శోభ ఏమి చేసింది?

పై ప్రశ్నలలో 'ఏమి' అనే దానికి సమాధానంగా వచ్చేవాటిని 'కర్మ' అంటారు.

పనిని తెలిపే పదాలను "క్రియ" అంటారు.

## VII

### ప్రాజెక్టు పని

తెలంగాణాలో వస్త్ర పరిశ్రమకు సంబంధించిన చిత్రాలను సేకరించి తరగతి గదిలో ప్రదర్శించండి.

### నేనివి చేయగలనా?

| | |
|---|---|
| ◆ తెలంగాణ వస్త్ర పరిశ్రమను గురించి చర్చించగలను. | అవును / కాదు |
| ◆ పట్టిక చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయగలను. | అవును / కాదు |
| ◆ ప్రశ్నలకు జవాబులు సొంత మాటల్లో రాయగలను. | అవును / కాదు |
| ◆ పోస్టర్ తయారు చేయగలను. | అవును / కాదు |




**శ్రమ చెయ్యకుండా ఎవ్వరూ ఫలితాన్ని పొందలేరు.**

SCERT, TELANGANA

# 10. శతక పద్యాలు

## బొమ్మను చూడండి - ఆలోచించి చెప్పండి



SCERT TELANGANA

## కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి ?

1. బొమ్మలో ఏం జరుగుతున్నది?
2. ఇలాంటి కార్యక్రమాలు మీ బడిలో ఎప్పుడైనా జరిగాయా?
3. మీకు నచ్చిన ఒక పాట లేదా పద్యం చదువండి.

## విద్యార్థులకు సూచనలు

★ మీ ఉపాధ్యాయుడు పద్యాలను చదువుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి. మీరు కూడా చదువండి.

★ పాఠంలోని పద్యాల బొమ్మలను చూడండి. వాటి గురించి మాట్లాడండి.

★ పద్యాలు చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయునిగానీ అడిగి తెలుసుకోండి.



**1. అనువుగాని చోట నధికులమనరాదు**
**కొంచమైన నదియు గొదువ గాదు**
**కొండ యద్దమందు గొంచెమైయుండదా!**
**విశ్వదాభిరామ వినురవేమ!**

**తాత్పర్యం :**

1. వీలుకాని చోట గొప్పవాళ్ళమని అనుకోకూడదు. అక్కడ మన గొప్పదనం కనిపించకపోయినా తక్కువేమీ కాదు. ఎలాగంటే పెద్ద కొండ అద్దంలో చాలా చిన్నదిగానే కనబడుతుంది కదా!

SCERT, TELANGANA

**2. ఇనుము విరిగెనేని ఇరుమారు ముమ్మారు**
**కాచి యతుక నేర్చు గమ్మరీడు**
**మనసు విరిగెనేని మరి యంట నేర్చునా**
**విశ్వదాభిరామ వినురవేమ!**

**తాత్పర్యం :**

2. కమ్మరి విరిగిన ఇనుప వస్తువులను ఎన్నిసార్లయినా కొలిమిలో కాల్చి అతికిస్తాడు. కాని మనస్సు విరిగితే దాన్ని ఎన్నటికీ అతికించలేము.



**3. ఉపకారికి నుపకారము**
**విపరీతము కాదు సేయ వివరింపంగా**
**నపకారికి నుపకారము**
**నెపమెన్నక సేయువాడు నేర్పరి సుమతీ.**

**తాత్పర్యం :**

3. సుమతీ! మనకు మేలు చేసిన వానికి మేలు చేయడం గొప్పం కాదు. మనకు కీడుచేసిన వానికి కూడా మేలు చేయడమే గొప్పదనం.



SCERT, TELANGANA



**4. పుత్రోత్సాహము తండ్రికి**
**బుత్రుడు జన్మించినపుడె పుట్టదు జనులా**
**పుత్రుని గనుగొని పొగడగ**
**బుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ.**

**తాత్పర్యం :**

4. సుమతీ! కొడుకు పుట్టిన వెంటనే తండ్రికి నిజమైన సంతోషము కలుగదు. ఆ కొడుకుని చూసి జనులు పొగుడుతున్నప్పుడు, కొడుకు కీర్తిమంతుడు అయినప్పుడు మాత్రమే నిజమైన సంతోషము కలుగుతుంది.





**5.** **తెలుగు దనము వంటి తీయందనము లేదు**
**తెనుగు కవుల వంటి ఘనులు లేరు**
**తెనుగు తల్లి సాధుజన కల్పవల్లిరా**
**లలిత సుగుణజాల! తెలుగుబాల!**

తాత్పర్యం :


5. ఓ తెలుగుబాలా! తెలుగుభాష వంటి తీయనైన భాష మరొకటి లేదు. తెలుగు కవుల వంటి గొప్ప కవులు లేరు. మన తెలుగు తల్లి మన తెలుగు వారందరికీ కల్పవల్లి లాంటిది.

SCERT, TELANGANA

**6.** **బ్రతికినన్నినాళ్ళు ఫలములిచ్చుట గాదు**
**చచ్చి కూడ చీల్చి యిచ్చు తనువు**
**త్యాగ భావమునకు తరువులే గురువులు**
**లలిత సుగుణజాల! తెలుగుబాల!**

తాత్పర్యం :

6. ఓ తెలుగుబాలా! చెట్లు బ్రతికి ఉన్నంత కాలము పండ్లను ఇస్తూనే ఉంటాయి. చనిపోయిన తరువాత కూడా అవి మనకు కట్టెలను ఇస్తాయి. త్యాగాన్ని బోధించడంలో చెట్లు గురువుల వంటివి.



# భాషాసామర్థ్యాల సాధన

## I విని, అర్థంచేసుకొని, ఆలోచించి మాట్లాడడం

**(అ) కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి.**

1. పాఠంలోని పద్యాలను కంఠస్థం చేయండి. చదివి వినిపించండి.
2. పాఠంలోని పద్యాల తాత్పర్యాలను సొంత మాటల్లో చెప్పండి.

**(ఆ) ధ్వని గుర్తింపు కృత్యాలు**

- కింది పదాలలో గీతగీసిన అక్షరాలను స్పష్టంగా పలుకండి.

  (1) ము<u>మ్మా</u>రు (2) నే<u>ర్ప</u>రి

- 'ముమ్మారు' పదంలో ఒత్తున్న అక్షరం ఏది?

  ఒత్తున్న అక్షరం 'మ్మా' కదా! 'మ' అక్షరానికి, 'మ్మ' అక్షరానికి తేడా ఏమిటి? 'మా' పక్కన 'మ' ఒత్తు ( ్మ ) వచ్చింది కదా! ఇప్పుడు 'మ' అక్షరాన్ని, 'మ్మ' అక్షరాన్ని స్పష్టమైన తేడాతో ఉచ్చరించండి.

  అలాగే 2వ పదంలో ఒత్తులున్న అక్షరం ఏది? ఒత్తున్న అక్షరం 'ర్ప' కదా! 'ర'కు 'ర్ప' కు తేడా ఏమిటి? 'ర' పక్కన 'ప' ఒత్తు ( ్ప ) వచ్చింది కదా! 'ర'ను, 'ర్ప'ను స్పష్టమైన తేడాతో ఉచ్చరించండి.

- ఆట ఆడుదాం : పిల్లలూ! ఇప్పుడు నేను కొన్ని పదాలు చెప్తాను. ద్విత్వాక్షర పదాలు చెప్పినపుడు కుడిచేతిని పైకి లేపండి. సంయుక్తాక్షర పదాలు చెప్పినపుడు కుడిచేతిని ముందుకు చాపండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**(అ) కింది పద్యపాదాలు తారుమారైనాయి. సరిచేసి రాయండి.**

**కొండ యద్దమందు గొంచమైయుండదా!**
**కొంచమైన నదియు గొదువ గాదు**
**విశ్వదాభిరామ వినురవేమ!**
**అనువుగాని చోట నధికులమనరాదు.**

SCERT, TELANGANA

**(ఆ) కింది అక్షరాలను కలిపి చదువండి. వాటిని పదాలుగా రాయండి.**

1. ము | చ్చ | ట →
2. అ | బ్బా | యి →
3. మ | ర్క | టం →
4. సూ | ర్యు | డు →
5. క | ర్పూ | రం →

**(ఇ) కింది పదాలను చదువండి. ఆ పదాలలోని అక్షరాలను విడివిడిగా రాయండి.**

1. నిక్కము →
2. పరస్పరం →
3. పుత్రోత్సాహం →
4. కమ్మరీడు →
5. చక్కని చుక్క →

**(ఈ) కింది వాక్యాలకు చెందిన పద్యపాదాలు రాయండి.**

1. వీలుకాని చోట గొప్పవాళ్ళమని అనుకోకూడదు.

2. మనస్సు విరిగితే దాన్ని ఎన్నటికీ అతికించలేము.

3. కీడు చేసినవారికి కూడా మేలు చేయడమే గొప్పదనం.

4. త్యాగభావనలో చెట్లు మనకు గురువులతో సమానం.

SCERT TELANGANA

## III రాయడం

**(అ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. తండ్రికి కొడుకు పుట్టిన ఆనందం ఎప్పుడు కలుగుతుంది?

2. "త్యాగ భావనకు తరువులే గురువులు" అని కవి ఎందుకన్నాడో మీమాటల్లో రాయండి.

3. ఎటువంటి వారికైనా ఉపకారం చేయడం మన ధర్మం. మీరు చేసిన ఒక ఉపకారం గురించి రాయండి.

## IV సృజనాత్మకత

**(అ) మీ పాఠశాలలో జరిగే పద్యపఠన పోటీలకు ఒక కవిని ఆహ్వానిస్తూ ఆహ్వానపత్రం తయారుచేయండి.**

## V పదజాలం

**(అ) కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.**

1. ఘనులు : ______
2. ఉపకారి : ______
3. తీయదనము : ______

**(ఆ) కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు అర్థాలు రాయండి.**

1. రవికి వచ్చిన అవార్డులకు అందరూ అతనిని <u>పొగడు</u>తున్నారు.

   పొగడు = ______

2. <u>అపకారి</u>కి దూరంగా ఉండాలి.

   అపకారి = ______

SCERT, TELANGANA

## VI భాషను గురించి తెలుసుకుందాం

**(అ) కింది వాక్యాలను చదువండి. కర్త, కర్మ, క్రియలను వేరు చేసి పట్టికలో రాయండి.**

1. లలిత నాట్యం చేసింది.
2. ప్రియాంక టీచర్ పాఠం చెప్పింది.
3. శ్రావ్య కథ రాసింది.
4. పద్మజ బండి నడిపింది.

| క్ర.సం. | కర్త | కర్మ | క్రియ |
|---|---|---|---|
| 1 | | | |
| 2 | | | |
| 3 | | | |
| 4 | | | |

## VII ప్రాజెక్టు పని

ఏవైనా 5 శతక పద్యాలను సేకరించండి. వాటి గురించి తరగతి గదిలో మాట్లాడండి.

## నేనివి చేయగలనా?

- శతక పద్యాలను భావ, రాగయుక్తంగా చదువగలను. అవును / కాదు
- తారుమారైన పద్యపాదాలను సరిచేసి రాయగలుగుతాను. అవును / కాదు
- ఇచ్చిన ప్రశ్నలకు సొంతంగా జవాబులు రాయగలుగుతాను. అవును / కాదు
- ఇచ్చిన అంశానికి అనుగుణంగా ఆహ్వానపత్రాన్ని తయారు చేయగలుగుతాను. అవును / కాదు



మంచి మార్గంలో మంచివారితో
స్నేహం అవసరం.

– వేమన

SCERT, TELANGANA

# పదాలు - అర్థాలు

## అ

అండ - ఆసరా

అద్భుతం - ఆశ్చర్యం

అనర్థం - కీడు

అపకారి - కీడు చేసేవాడు

అమరులు - మరణం లేనివారు

అరసి - తెలుసుకొని

అరుదు - కొరత, అపూర్వం, తక్కువగా దొరికేవి

అలమటించు - బాధపడు

## ఆ

ఆజ్ఞ - ఆదేశం

ఆదరణ - మన్నన, ప్రజల గుర్తింపు పొందినది

ఆపద - కష్టం

ఆలయం - చోటు, స్థానం, దేవాలయం

ఆస్థానం - రాజసభ

## ఇ

ఇరుగు పొరుగు - చుట్టుపక్కలవారు

ఇరుమారు - రెండు సార్లు

## ఉ

ఉద్యానవనం - తోట

ఉపకారి - మేలు చేసేవాడు

ఉపాయం - ఎత్తుగడ

ఉమ్మడి - పొత్తు

## ఏ

ఏడాది - సంవత్సరం

## క

కల్లకపటం - జిత్తులమారితనం, మోసబుద్ధి

కల్పవల్లి - కోరిన కోరికలు తీర్చే చెట్టు

కాణాచి - నిలయము, నెలవు

కృత్రిమ - మనుషుల చేత చేయబడినది

కొదువ - తక్కువ

క్షేత్రం - స్థలం, చోటు, ప్రత్యేక విశేషాలు గల స్థలం

## ఖ

ఖ్యాతి - ప్రసిద్ధి

ఖాయం - స్థిరము, శాశ్వతం

SCERT, TELANGANA

### గ

గతి - పరిస్థితి

గ్రామస్తుడు - గ్రామంలో ఉండేవాడు

### ఘ

ఘనులు - గొప్పవారు

### జ

జరిమాన - డబ్బు రూపంలో వేసే శిక్ష

జాలరి - చేపలు పట్టేవాడు

### డ

డస్సి - అలసి

### త

తగాదా - తగువు, గొడవ

తావు - స్థలం, చోటు

తృప్తి - సంతోషం, తనివి

### ద

దర్శనీయం - చూడదగినది

దీక్ష - పట్టుదల, ఆచార నియమం

దుబారా - వ్యర్థం, వృథా

దుర్వాసన - చెడువాసన

### న

నాశనం - ధ్వంసం

నిత్యం - ఎల్లప్పుడు

నిరంతరం - ఎల్లప్పుడు

నిలయం - నివాసం, స్థానం, చోటు

నివారణ - ఆపుట, నిరోధించుట, అడ్డగింత

నూతన - కొత్త

### ప

పంకాలు - ఫ్యాన్లు

పట్టుకొమ్మ - ఆధారం

పశువుల కాపరి - పశువులను కాసేవాడు

ప్రవర్తన - నడవడి

పాదు - చెట్టుకు నీళ్ళు పోయుటకై కింద కుదురుగా చేసిన పల్లము

పుత్రోత్సాహము - కొడుకు పుట్టిన ఆనందం

పూనుకోవడం - ప్రయత్నించడం

పెరడు - ఇంటి వెనుక ఉండే స్థలం

పొగడు - స్తుతించు, ప్రశంసించు

### ఫ

ఫలము - పండు, ప్రయోజనము, లాభము

SCERT TELANGANA

### బ

బలహీనం – బలము లేనిది, శక్తి లేనిది

బెడద – బాధ, ఆపద

### భ

భాగ్యం – అదృష్టం

### మ

మగ్గం – బట్టలు నేసే యంత్రం

మడుగు – కొలను, కుంట

మర్యాద – గౌరవం, మంచి నడత

మసలడం – తిరగడం

మార్గం – తోవ

మహా – గొప్ప, చాలా

మిత్రులు – స్నేహితులు

ముందుచూపు – దూరదృష్టి

ముమ్మారు – మూడుసార్లు

మ్రోడు – మొద్దు (కొమ్మలు, ఆకులు లేని మాను)

### ర

రుమాళ్ళు – చేతిగుడ్డలు, జేబులో పెట్టుకునే చిన్న వస్త్రం, తలకు చుట్టుకునే వస్త్రం

### వ

వసతి – సౌకర్యం

వస్త్రాలు – బట్టలు, దుస్తులు

వృద్ధి – పెరుగుట

వాయిదా – గడువు

వాయువు – గాలి

విత్తనం – బీజం, గింజ

వినియోగం – ఉపయోగం

విరుచుకపడు – తీవ్రంగా విమర్శించు

### శ

శ్రేష్ఠం – ఉత్తమం

### స

సచివాలయం – ప్రభుత్వ మంత్రిమండలి పరిపాలన కార్యాలయం

సమయస్ఫూర్తి – సమయానికి సరైన ఆలోచన రావడం

సమస్య – చిక్కు

సమీపం – దగ్గర

సమృద్ధి – మిక్కిలి, సంపద, అభివృద్ధి

సవరించుట – సరిచేయు, సరిదిద్దు

సహకారం – సహాయం

SCERT, TELANGANA

# పాఠ్యపుస్తక అభివృద్ధి బృందం - 2024

## సంపాదకులు

**డా॥ నిత్యానందరావు,** విశ్రాంత ఆచార్యులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

**ఆచార్య సూర్యా ధనంజయ్,** ఆర్ట్స్ కాలేజి, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

**ఆచార్య వారిజా రాణి,** యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్.

**డా॥ ఎస్. రఘు,** అసిస్టెంట్ ప్రొఫెసర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

**డా॥ పత్తిపాక మోహన్,** తెలుగు సంపాదకులు, నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా, విద్యా మంత్రిత్వ శాఖ.

## రూపకల్పనలో పాల్గొన్నవారు

**సువర్ణ వినాయక్,** తెలుగు పాఠ్యపుస్తకాల కో-ఆర్డినేటర్, ప్రాథమిక పాఠశాల, నాగేపల్లి, పెద్దపల్లి జిల్లా, తెలంగాణ

**గాజుల రవీందర్,** యస్.ఎ., తెలుగు, ప్ర.ఉ.పా. కార్ఖానగడ్డ, కరీంనగర్.

**ఎల్.ఎం.ప్రసాద్,** భాషోపాధ్యాయుడు, సి.పి.ఎల్., అంబర్‌పేట, హైదరాబాద్.

**కె. మనోహరాచారి,** యస్.ఎ., తెలుగు, జి.ప.ఉ.పా., కోరుట్ల, జగిత్యాల.

**పల్లి మాధవి,** భాషోపాధ్యాయిని, ఆత్మకూరి రామారావు భారతీయ విద్యాభవన్, జూబ్లిహిల్స్, హైదరాబాద్.

**డా॥ ఉప్పల పద్మ,** యస్.ఎ. తెలుగు ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ.

**యాసిన్ ముహమ్మద్,** స్కూల్ అసిస్టెంట్, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ.

**పల్లెర్ల రామమోహన రావు,** యస్.ఎ., తెలుగు, జి.ప.ఉ.పా., వేముల, మహబూబ్‌నగర్ జిల్లా.

**సంబరాజు రవిప్రకాశ రావు,** ఉపాధ్యాయుడు, ప్రా.పా. గోవిందాయపల్లె తండా, కడ్తాల్, రంగారెడ్డి.

**డా॥ గట్టు త్రివేణి,** భాషోపాధ్యాయిని, యు.పి.ఎస్. అంగరాజుపల్లె, మంచిర్యాల.

**ఎస్. జ్యోతి,** భాషోపాధ్యాయిని, ప్ర.ఉ.పా. టి.డి.సింగ్, హైదరాబాద్.

**సనా ఫాతిమా,** ఉపాధ్యాయిని, ఎం.ఎస్.క్రియేటివ్ స్కూల్, మలక్‌పేట, హైదరాబాద్.

## సమన్వయం, విషయనిపుణులు

**తహసీన్ సుల్తానా,** ప్రొఫెసర్, భాషావిభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.

## చిత్రకారులు

**బి.కిషోర్ కుమార్,** ఉపాధ్యాయుడు, ప్రా.పా. ఉట్కూరు, నల్లగొండ జిల్లా.

## డి.టి.పి., లేఔటు & డిజైనింగ్

**మల్లంపాటి కృష్ణారావు,** హైదరాబాద్.

## పాఠ్యపుస్తక ప్రచురణ కమిటీ

**సంచాలకులు,** పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ, హైదరాబాద్.

**సంచాలకులు,** రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.

**సంచాలకులు,** ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం, తెలంగాణ, హైదరాబాద్.

SCERT, TELANGANA

# నోట్స్

SCERT, TELANGANA

# నోట్స్

SCERT, TELANGANA